TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్ | తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 110 | మంగళవారం 25 ఆగస్టు 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

### 22ఎపై కొత్త కథలు అల్లి ప్రజలను

# భయపెడుతున్న ప్రతిపక్షాలు

- గతంలో రిలాక్స్ ఇచ్చిన వాటికి క్లియరెన్స్ ఇచ్చాం
- నిజమైన (జెన్యూన్‌గా) వాటిలో 98 శాతం రిజిస్ట్రేషన్ చేశాం
- చేయలేనివి చేయలేమని తేల్చి చెప్పాం
- టోల్ ఫ్రీ నంబర్‌కు 1,162 కాల్స్
- దొంగ జీవోలతో రిజిస్ట్రేషన్ చేసుకోవడం సాధ్యం కాదు
- సిఎస్7, సిఎస్ 14పై దశాబ్దాలుగా వివాదాలు
- రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

వివరాలు 2లో..



హైదరాబాద్‌లో 22ఎపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నాయంటూ ప్రతిపక్షాలపై తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిప్పులు చెరిగారు. సోమవారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. 22ఎపై కొత్త కథలు అల్లి ప్రజలను భయపెడుతున్నాయని ఆయా పార్టీలపై మండిపడ్డారు. గతంలో రిలాక్స్ ఇచ్చిన వాటికి క్లియరెన్స్ ఇచ్చామని తెలిపారు. నిజమైన (జెన్యూన్‌గా) వాటిలో 98 శాతం రిజిస్ట్రేషన్ చేశామన్నారు. చేయలేనివి చేయలేమని తేల్చి చెప్పామని వివరించారు. అయితే టోల్ ఫ్రీ నంబర్ పని చేయడం లేదంటూ ప్రతిపక్షాలు చేస్తున్న వాదనను మంత్రి పొంగులేటి ఖండించారు. అందులో వాస్తవం లేదని చెప్పారు. ఇప్పటి వరకు ఈ టోల్ ఫ్రీ నంబర్‌కు 1,162 కాల్స్ వచ్చాయని పేర్కొన్నారు.






### సీఎం విజయ్ సంచలన ప్రకటన..

## పొంగల్ నుంచి ఉచితంగా గ్యాస్ సిలిండర్లు..

తమిళనాడు అసెంబ్లీ వేదికగా మహిళలపై ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ వరాల జల్లు కురిపించారు. ఎన్నికల హామీ మేరకు ఇవాళ (సోమవారం) శాసనసభ సాక్షిగా పలు సంక్షేమ పథకాలను ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత ఎల్‌పీజీ సిలిండర్లు అందించనున్నట్లు సీఎం విజయ్ ప్రకటించారు. 'అన్నపూర్ణి సూపర్ సిక్స్' పథకం కింద దీనిని అమలు చేయనున్నట్లు సీఎం విజయ్ పేర్కొన్నారు. లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నగదు నేరుగా జమ అయ్యేలా పథకాన్ని అమలు చేయనున్నట్లు వెల్లడించారు.

2



### ఇస్రోను మోదీ సర్కార్

## బలహీనపరుస్తోంది.. జైరామ్ రమేష్ సంచలన ఆరోపణలు..

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో భవితవ్యంపై రాజకీయ దుమారం మొదలైంది. ఇస్రోను మోదీ సర్కారు బలహీనపరుస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు జైరామ్ రమేష్ ఆరోపించారు. ఆరు దశాబ్దాలుగా ఇస్రో నిర్మించుకున్న సామర్థ్యాలను ప్రైవేట్ సంస్థలకు బదిలీ చేసే ప్రయత్నం జరుగుతోందని ఆయన విమర్శించారు. ఇస్రో భవిష్యత్ పాత్రకు సంబంధించి ఇటీవల వెలువడిన వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని జైరామ్ రమేష్ పేర్కొన్నారు.

2



### కావేరీ వివాదంపై సుప్రీంకోర్టులో

## విచారణ.. తమిళనాడుకు కీలక సూచన..

కర్ణాటక–తమిళనాడు రాష్ట్రాల మధ్య కొనసాగుతున్న కావేరీ జల వివాదంపై సుప్రీంకోర్టు సోమవారం కీలక సూచనలు చేసింది. కర్ణాటక నుంచి తమకు రావాల్సిన కావేరీ నీటి వాటా సక్రమంగా అందడం లేదంటూ తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది.

### కొండా సురేఖ అంశం.. ఆ

## రిపోర్టు వచ్చాకే నిర్ణయం: మహేశ్ గౌడ్

2



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కొండా సుస్మిత వ్యాఖ్యలపై మంత్రి కొండా సురేఖ స్పందించిన తీరు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చర్చనీయాంశంగా మారింది. కొండా సురేఖపై చర్యలు తీసుకోవాలని పార్టీ నేతలు పట్టుబడుతున్న పరిస్థితి. ఈ నేపథ్యంలో సురేఖ అంశంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ స్పందించారు. ఈరోజు(సోమవారం) కొండా సురేఖ అంశాన్ని క్రమశిక్షణ కమిటీ పరిశీలిస్తోందని చెప్పారు.



2

### పాఠశాలల్లో ప్రాథమిక

## సౌకర్యాలు లేకుండా.. దేశాభివృద్ధి ఎలా సాధ్యం: అభిజీత్ దీప్కే

ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి దారుణంగా ఉందని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) కన్వీనర్ అభిజీత్ దీప్కే ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రాథమిక సౌకర్యాలు లేవన్నారు.

### జాబ్ నోటిఫికేషన్లు నిల్.. లిక్కర్

## నోటిఫికేషన్లు మాత్రం ఫుల్: హరీశ్ రావు

తెలంగాణ ప్రభుత్వం కొత్తగా 121 రకాల మద్యం బ్రాండ్లకు నోటిఫికేషన్ ఇవ్వడంపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు ఇవ్వకుండా.. మద్యం బ్రాండ్లకు మాత్రం నోటిఫికేషన్లు జారీ చేస్తున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 'జాబ్ నోటిఫికేషన్లు నిల్.. లిక్కర్ నోటిఫికేషన్లు మాత్రం ఫుల్' అంటూ హరీశ్ రావు ఎద్దేవా చేశారు. యువత భవిష్యత్తుకు భరోసా కల్పించాల్సిన ప్రభుత్వం ఉద్యోగాల భర్తీపై దృష్టి పెట్టకుండా మద్యం వ్యాపారంపై ఎందుకు అంత ఆసక్తి చూపుతోందని ప్రశ్నించారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.




2

### మంత్రి కొండా సురేఖ

## వ్యవహారంపై నివేదిక సిద్ధం చేసిన క్రమశిక్షణ కమిటీ

2





2

## పెద్దపల్లిలో ఉగ్ర లింకుల కలకలం.. ఎన్ఐఏ అదుపులో ఇంజినీరింగ్ విద్యార్థి

# 22ఎపై కొత్త కథలు అల్లి ప్రజలను భయపెడుతున్న ప్రతిపక్షాలు

**గతంలో రిలాక్స్ ఇచ్చిన వాటికి క్లియరెన్స్ ఇచ్చాం**

**నిజమైన (జెన్యూన్‌గా) వాటిలో 98 శాతం రిజిస్ట్రేషన్ చేశాం**

**చేయలేనివి చేయలేమని తేల్చి చెప్పాం**

**టోల్ ఫ్రీ నంబర్‌కు 1,162 కాల్స్**

**దొంగ జీవోలతో రిజిస్ట్రేషన్ చేసుకోవడం సాధ్యం కాదు**

**సిఎస్7, సిఎస్ 14పై దశాబ్దాలుగా వివాదాలు**

**రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

హైదరాబాద్‌లో 22ఎపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నాయంటూ ప్రతిపక్షాలపై తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిప్పులు చెరిగారు. సోమవారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. 22ాూపై కొత్త కథలు అల్లి ప్రజలను భయపెడుతున్నాయని ఆయా పార్టీలపై మండిపడ్డారు. గతంలో రిలాక్స్ ఇచ్చిన వాటికి క్లియరెన్స్ ఇచ్చామని తెలిపారు. నిజమైన (జెన్యూన్‌గా) వాటిలో 98 శాతం రిజిస్ట్రేషన్ చేశామన్నారు. చేయలేనివి చేయలేమని తేల్చి చెప్పామని వివరించారు. అయితే టోల్ ఫ్రీ నంబర్ పని చేయడం లేదంటూ ప్రతిపక్షాలు చేస్తున్న వాదనను మంత్రి పొంగులేటి ఖండించారు. అందులో వాస్తవం లేదని చెప్పారు. ఇప్పటి వరకు ఈ టోల్ ఫ్రీ నంబర్‌కు 1,162 కాల్స్ వచ్చాయని పేర్కొన్నారు. అందులో రిపీటెడ్ కాల్స్ తొలగిస్తే.. 980 వచ్చాయన్నారు. వాటిలో 547 వ్యవసాయానికి అనుబంధమైనవి, 433 వ్యవసాయేతర కాల్స్ అని వివరించారు. రిజిస్ట్రేషన్ కాలేదని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.కొందరు దొంగ జీవోలు, మెమోలు తెచ్చి రిజిస్ట్రేషన్ కోసం ఒత్తిడి చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. అలాంటివారిపై కేసులు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి దొంగ జీవోలతో రిజిస్ట్రేషన్ చేసుకోవడం సాధ్యం కాదని మంత్రి పొంగులేటి కుండ బద్దలు కొట్టారు. సిఎస్7, సిఎస్ 14పై దశాబ్దాలుగా వివాదాలు ఉన్నాయని గుర్తు చేశారు. తెర ముందు సామాన్యులను పెట్టి వెనక తమ ఎజెండాను అమలు చేస్తున్నారని అన్నారు.వివాదాస్పద భూములు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పలువురు చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ఖరీదైన కార్లు తీసుకుని సిఎస్7, సిఎస్14 భూములు రిజిస్ట్రేషన్ చేశారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఆ విషయాన్ని లేవనెత్తడంతో వివాదంలో పడ్డాయని వివరించారు. ఆ 811 ఎకరాల భూములపై విచారణకు సిద్ధమా? అని ప్రతిపక్షాలను ఆయన సూటిగా ప్రశ్నించారు.సర్వే నంబర్ 403లో సీఎం రేవంత్ రెడ్డి నివాసం ఉంటుందని అన్నారు. ఆ సర్వేలో1,288 ఎకరాలు ఉండగా రెండు ప్లాట్లు మాత్రమే నిషేధిత జాబితాలో ఉన్నాయని చెప్పారు. అధికారులు చేసిన తప్పిదం వల్ల ఆ సర్వే మొత్తం నిషేధిత జాబితాలోకి వెళ్లితే సరిచేశామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వివరించారు.




## సీఎం విజయ్ సంచలన ప్రకటన.. పొంగల్ నుంచి ఉచితంగా గ్యాస్ సిలిండర్లు..

చెన్నై: అన్వేషనేత్రం ప్రతినిధి

తమిళనాడు అసెంబ్లీ వేదికగా మహిళలపై ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ వరాల జల్లు కురిపించారు. ఎన్నికల హామీ మేరకు ఇవాళ (సోమవారం) శాసనసభ సాక్షిగా పలు సంక్షేమ పథకాలను ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత ఎల్‌పీజీ సిలిండర్లు అందించనున్నట్లు సీఎం విజయ్ ప్రకటించారు.'అన్నపూర్ణి సూపర్ సిక్స్' పథకం కింద దీనిని అమలు చేయనున్నట్లు సీఎం విజయ్ పేర్కొన్నారు. లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నగదు నేరుగా జమ అయ్యేలా పథకాన్ని అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ ఉచిత ఎల్‌పీజీ సిలిండర్ల పథకాన్ని వచ్చే ఏడాది పొంగల్ పండుగ నుంచి అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ పథకం కింద సుమారు 1.30 కోట్ల కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది. అలాగే రాష్ట్ర ఖజానాపై ఏడాదికి సుమారు రూ.4,000 కోట్ల వ్యయం పడనుంది.మహిళలు, ట్రాన్స్‌జెండర్ల కోసం ఉచిత బస్సు ప్రయాణాన్ని మరింత విస్తరిస్తూ 'వెట్రి పయన తిట్టం' పథకాన్నీ సీఎం విజయ్ ప్రకటించారు. ఈ పథకం ద్వారా ట్రాన్స్‌జెండర్లకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రకటించడంతో పాటు మహిళల కోసం దీని పరిధిని విస్తరించారు. ఇకపై ఎక్స్‌ప్రెస్, లిమిటెడ్ స్టాప్ సర్వీస్, డీలక్స్ సర్వీసుల బస్సుల్లోనూ మహిళలు, ట్రాన్స్‌జెండర్లు ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించనున్నారు. ఉచిత ప్రయాణం పొందేందుకు ఆదాయ పరిమితి, ప్రయాణాల సంఖ్యపై ఎలాంటి నిబంధనలు ఉండవని సీఎం స్పష్టం చేశారు. కాగా, గాంధీ జయంతి రోజైన అక్టోబర్ 2 నుంచి ఈ పథకం అమల్లోకి రానుందని తెలిపారు.అలాగే, అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ మరో సంచలన నిర్ణయం ప్రకటించారు. చెన్నై శివార్లలోని పరందూర్‌లో రెండో విమానాశ్రయం నిర్మించాలన్న ప్రతిపాదనను తమ ప్రభుత్వం విరమించుకుంటున్నట్లు తెలిపారు. విమానాశ్రయాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళనలు చేస్తున్న వారికి తన మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. 'పరందూర్ విమానాశ్రయ ప్రాజెక్టును విరమించుకుంటున్నాం. ప్రతిపాదిత విమానాశ్రయానికి వ్యతిరేకంగా పోరాడుతున్న నిరసనకారులకు నేను అండగా ఉంటా' అని విజయ్ పేర్కొన్నారు.

## ఇస్రోను మోదీ సర్కార్ బలహీనపరుస్తోంది.. జైరామ్ రమేష్ సంచలన ఆరోపణలు..

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో భవితవ్యంపై రాజకీయ దుమారం మొదలైంది. ఇస్రోను మోదీ సర్కారు బలహీనపరుస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు జైరామ్ రమేష్ ఆరోపించారు. ఆరు దశాబ్దాలుగా ఇస్రో నిర్మించుకున్న సామర్థ్యాలను ప్రైవేట్ సంస్థలకు బదిలీ చేసే ప్రయత్నం జరుగుతోందని ఆయన విమర్శించారు.ఇస్రో భవిష్యత్ పాత్రకు సంబంధించి ఇటీవల వెలువడిన వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని జైరామ్ రమేష్ పేర్కొన్నారు. రాకెట్ల తయారీ, ప్రయోగ వాహనాల ఉత్పత్తిలో ఇస్రో పాత్రను గణనీయంగా తగ్గించి, ప్రైవేట్ సంస్థలకు ఎక్కువ బాధ్యతలు అప్పగించే దిశగా ప్రభుత్వం వెళ్తోందని ఆయన ఆరోపించారు. శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణుల కృషితో ఇస్రో ఆరు దశాబ్దాలుగా అభివృద్ధి చేసుకున్న సామర్థ్యాలను, మౌలిక వసతులను ప్రైవేట్ రంగానికి అప్పగించడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రైవేట్ అంతరిక్ష సంస్థల ప్రతినిధులతో సమావేశమమయ్యారు. ప్రపంచ స్థాయి ప్రతిభను భారత్‌కు ఆకర్షించేలా బలమైన అంతరిక్ష పర్యావరణ వ్యవస్థను నిర్మించాలని పిలుపునిచ్చారు . అంతరిక్ష రంగంలో ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యాన్ని పెంచడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఇస్రో క్రమంగా ప్రయోగ వాహనాల తయారీ, సాధారణ ఉపగ్రహాల తయారీ నుంచి దూరమవుతున్నట్టు విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

## కావేరీ వివాదంపై సుప్రీంకోర్టులో విచారణ.. తమిళనాడుకు కీలక సూచన..

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

కర్ణాటక–తమిళనాడు రాష్ట్రాల మధ్య కొనసాగుతున్న కావేరీ జల వివాదంపై సుప్రీంకోర్టు సోమవారం కీలక సూచనలు చేసింది. కర్ణాటక నుంచి తమకు రావాల్సిన కావేరీ నీటి వాటా సక్రమంగా అందడం లేదంటూ తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ సమస్యపై ముందుగా కావేరీ జల నిర్వహణ ప్రాధికార సంస్థ (జఔహీూ)ను ఆశ్రయించాలని తమిళనాడుకు సుప్రీంకోర్టు సూచించింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం తమిళనాడు దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించింది. కర్ణాటక నుంచి తమకు దామాషా ప్రకారం రావాల్సిన నీరు విడుదల కావడం లేదని తమిళనాడు తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన సుప్రీంకోర్టు.. నీటి పంపిణీ, విడుదలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన కావేరీ జల నిర్వహణ ప్రాధికార సంస్థను ముందుగా ఆశ్రయించాలని తమిళనాడుకు సూచించింది. వర్షాభావం కారణంగా నీటి నిల్వలు తగ్గాయని కర్ణాటక చెబుతోంది. అయినా తమకు రావాల్సిన న్యాయమైన వాటా నీటిని విడుదల చేయాలని తమిళనాడు పట్టుపడుతోంది. ఈ విషయమై సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే సీడబ్ల్యూఎమ్ఏ ద్వారానే ఈ వివాదాన్ని పరిష్కరించుకోవాలని సుప్రీంకోర్టు సూచించింది. సాంకేతిక లెక్కింపులు, నీటి నిల్వల ఆధారంగా సీడబ్ల్యూఎమ్ఏ తుది నిర్ణయం తీసుకోవాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది.

## జాబ్ నోటిఫికేషన్లు నిల్.. లిక్కర్ నోటిఫికేషన్లు మాత్రం ఫుల్: హరీశ్ రావు

హైదరాబాద్:

తెలంగాణ ప్రభుత్వం కొత్తగా 121 రకాల మద్యం బ్రాండ్లకు నోటిఫికేషన్ ఇవ్వడంపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు ఇవ్వకుండా.. మద్యం బ్రాండ్లకు మాత్రం నోటిఫికేషన్లు జారీ చేస్తున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.'జాబ్ నోటిఫికేషన్లు నిల్.. లిక్కర్ నోటిఫికేషన్లు మాత్రం ఫుల్' అంటూ హరీశ్ రావు ఎద్దేవా చేశారు. యువత భవిష్యత్తుకు భరోసా కల్పించాల్సిన ప్రభుత్వం ఉద్యోగాల భర్తీపై దృష్టి పెట్టకుండా మద్యం వ్యాపారంపై ఎందుకు అంత ఆసక్తి చూపుతోందని ప్రశ్నించారు.రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని హరీశ్ రావు పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం లిక్కర్ అమ్మకాలపైనే ఎక్కువ శ్రద్ధ చూపుతోందని ఆయన ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రభుత్వ తీరుపై విమర్శలు చేశారు.

## పాఠశాలల్లో ప్రాథమిక సౌకర్యాలు లేకుండా.. దేశాభివృద్ధి ఎలా సాధ్యం: అభిజీత్ దీప్కే

న్యూఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి దారుణంగా ఉందని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) కన్వీనర్ అభిజీత్ దీప్కే ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రాథమిక సౌకర్యాలు లేవన్నారు. ఈ నేపథ్యంలో దేశాభివృద్ధి ఎలా సాధ్యమవుతుంది? అని ఆయన సందేహం వ్యక్తం చేశారు. ప్రజా విద్యను ప్రాధాన్యతగా తీసుకొని పాఠశాలలను మెరుగుపరచాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు సోమవారం కేంద్ర విద్యా శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి సీజేపీ కన్వీనర్ అభిజీత్ దీప్కే లేఖ రాశారు.ఈ సమస్యను పరిష్కరించే ముందు ప్రస్తుతం ఉన్న పరిస్థితులపై సమాచారం అందుబాటులో ఉంచాలని కేంద్రాన్ని ఆయన కోరారు. అందుకు సంబంధించిన వివరాలను విద్యశాఖ బహిరంగ పర్చాలని విజ్ఞప్తి చేశారు. గత ఐదేళ్లలో ఎన్ని ప్రభుత్వ పాఠశాలలు పునరుద్ధరించబడ్డాయని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుతం ఎన్నింటికి మరమ్మతులు లేదా పూర్తి పునర్నిర్మాణం అవసరం ఉందో వివరించాలని ఆ లేఖలో స్పష్టం చేశారు.అలాగే ప్రస్తుతం ఎన్ని ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేశారు. వాటిలో ఎన్ని భర్తీ అయ్యాయి? ఇంకా ఎన్ని ఖాళీగా ఉన్నాయో వెల్లడించాలని కోరారు. గత ఐదేళ్లలో ప్రభుత్వ పాఠశాలలకు ఎన్ని నిధులు కేటాయించారు? అందులో ఎంత ఖర్చు చేశారు? కూడా తెలపాలని అన్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించేందుకు ఇంకా ఎన్ని అదనపు ప్రభుత్వ పాఠశాలలు అవసరం? అవుతాయో కూడా చెప్పాలని కేంద్ర విద్యా శాఖ మంత్రిని కోరారు. బోధనతో పాటు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు ఇంకా ఇతర ఏఏ విధులు, బాధ్యతలు అప్పగించారో కూడా చెప్పాలని కేంద్రాన్ని అభిజీత్ దీప్కే పేర్కొన్నారు. ప్రస్తుతం ఎన్ని ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూటర్లు, డిజిటల్ లెర్నింగ్ సౌకర్యాలు, శుభ్రంగా పని చేసే టాయిలెట్లు, సరైన క్రీడా సౌకర్యాలతోపాటు పరికరాలు ఉన్నాయో కూడా వివరించాలని కేంద్ర మంత్రికి రాసిన లేఖలో స్పష్టం చేశారు. అయితే ఈ లేఖ తాను రాజకీయం కోసం కాదని.. ఇది విద్యార్థుల భవిష్యత్తు గురించి రాసిన లేఖ అంటూ కేంద్ర విద్యా మంత్రి ప్రహ్లాద్ జోషికి అభిజీత్ దీప్కే స్పష్టం చేశారు.

## కొండా సురేఖ అంశం.. ఆ రిపోర్టు వచ్చాకే నిర్ణయం: మహేశ్ గౌడ్

మెదక్, అన్వేషనేత్రం ప్రతినిధి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కొండా సుస్మిత వ్యాఖ్యలపై మంత్రి కొండా సురేఖ స్పందించిన తీరు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చర్చనీయాంశంగా మారింది. కొండా సురేఖపై చర్యలు తీసుకోవాలని పార్టీ నేతలు పట్టుబడుతున్న పరిస్థితి. ఈ నేపథ్యంలో సురేఖ అంశంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ స్పందించారు. ఈరోజు(సోమవారం) మెదక్ హౌసింగ్ బోర్డులోని వినాయక ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా్రాజ సమావేశంలో టీపీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. కొండా సురేఖ అంశాన్ని క్రమశిక్షణ కమిటీ పరిశీలిస్తోందని చెప్పారు. ఇప్పటికే ప్రిలిమినరీ రిపోర్ట్‌ను ా×జజ,్రాజజకి అందజేశామని.. డిటైల్డ్ రిపోర్ట్ వచ్చాక ా×జజ పెద్దలు ఈ అంశంపై నిర్ణయం తీసుకుంటారని వెల్లడించారు.కాంగ్రెస్ పెద్ద పార్టీ కాబట్టి చెప్పుకునే స్వేచ్ఛ ఎక్కువ ఉంటుందని మహేశ్ తెలిపారు. స్వేచ్ఛ హద్దులు దాటితే క్రమశిక్షణ చర్యలు తప్పవని.. తనతో సహా అందరూ హద్దులో ఉంటే మంచిదన్నారు. ప్రతి కుటుంబంలో సమస్యలు ఉన్నట్టు కాంగ్రెస్ కుటుంబంలో కూడా ఉంటాయన్నారు. 'కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తకు న్యాయం జరుగుతుంది.. ఇది సీఎం మాట, నా మాట, మీనాక్షి నటరాజన్ మాట. ఎవ్వరికీ కూడా 100 శాతం న్యాయం చేయలేం.. నేను వాస్తవాలు మాట్లాడతా. 70 శాతం పదవులు పాత కాంగ్రెస్ నాయకులకే దక్కేలా అధిష్ఠానం హామీ ఇచ్చింది. ములుగులో మంత్రి సీతక్క పాత నాయకులకే పదవులు ఇచ్చారు' అని తెలిపారు.సోషల్ మీడియాలో దీ=ూ, దీజీూ పార్టీలు కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నాయని మహేశ్ మండిపడ్డారు. సోషల్ మీడియాపై కేటీఆర్ ఆశలు పెట్టుకున్నారని.. కత్తి దూసినోడు కత్తికే చనిపోతాడు అన్నట్టు కేటీఆర్‌ను సోషల్ మీడియానే ఖతం చేస్తుందని వ్యాఖ్యానించారు. పదేళ్లు దీ=ూ చేసిన దోపిడీ, భూ దందా, అరాచక పాలనను ప్రజలు మర్చిపోలేదన్నారు. మల్లన్నసాగర్ కట్టేటప్పుడు ఎంతమందిపై కేసులు పెట్టి జైలుకి పంపారో జనాలు మర్చిపోలేదని తెలిపారు. ప్రధాని మోదీ ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో మెదక్ ఎంపీ రఘునందన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఉన్న ఉద్యోగాలు తీసేసిన ఘనత ప్రధాని మోదీది అంటూ విరుచుకుపడ్డారు. మోదీ హవా తగ్గిందని.. ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఆయన ఇంటికి పోక తప్పదన్నారు. ప్రజలు 39 సీట్లు ఇచ్చి ప్రతిపక్ష హోదా ఇస్తే కేసీఆర్ ఫామ్ హౌస్‌కే పరిమితం అయ్యారని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలలో ప్రజాస్వామ్య తక్కువన్నారు.

## మంత్రి కొండా సురేఖ వ్యవహారంపై నివేదిక సిద్ధం చేసిన క్రమశిక్షణ కమిటీ

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ మంత్రి కొండా సురేఖ వ్యవహారంపై కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ నివేదిక సిద్ధం చేసింది. ఈ నివేదికను తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌కు ఈ కమిటీ ఇవ్వనుంది. ఈ క్రమంలోనే కొండా సురేఖపై చర్యలకు రంగం సిద్ధమైనట్లు సమాచారం.కొండా సురేఖతో పాటు మరో ఇద్దరి వ్యవహారంపై కఠిన నిర్ణయం తీసుకునేలా క్రమశిక్షణ కమిటీ సిఫారసు చేసినట్లు తెలుస్తోంది. ఈరోజు (సోమవారం) సాయంత్రం ఈ నివేదికను ఏఐసీసీకి మహేశ్ గౌడ్ పంపనున్నారు. ఆమె వివరణకు క్రమశిక్షణ కమిటీ సంతృప్తి వ్యక్తం చేయలేదని సమాచారం.కొండా సురేఖపై చర్యలు తీసుకోవాలని క్రమశిక్షణ కమిటీ సిఫారసు చేసింది. సీఎం రేవంత్‌రెడ్డిపై ఆమె కూతురు సుస్మిత ఆరోపణలు చేస్తే సహజ న్యాయ సూత్రం ప్రకారం సురేఖ ఖండించాల్సి ఉందని.. కానీ అలా చేయలేదని ఈ కమిటీ అభిప్రాయపడింది. సీఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వం, పార్టీపై ఎవరు తప్పుడు మాటలు మాట్లాడినా తప్పనిసరిగా చర్యలు ఉండాల్సిందేనని ఈ కమిటీ స్పష్టం చేసింది. గతంలో కొండా సురేఖను కాపాడానని, ఇక తానేమీ చేయలేనని మహేశ్ గౌడ్ ఇటీవల స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

**సీఎం రేవంత్‌రెడ్డితో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భేటీ**

ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భేటీ అయ్యారు. రాష్ట్రంలోని తాజా పరిణామాలపై ఇరువురు నేతలు ఈ సమావేశంలో చర్చిస్తున్నారు. ఇటీవల భట్టితో క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి భేటీ అయ్యారు. కొండా సురేఖ అంశంపై సీఎం రేవంత్, భట్టి విక్రమార్క చర్చించనున్నట్లు సమాచారం.

## సంగమేశ్వర స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య గారు.

జహీరాబాద్:

ఝరాసంగంలోని ప్రసిద్ధ శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామివారి ఆలయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అభిషేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు అందించారు.సంగమేశ్వర స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి చెందాలని బీర్ల అయిలయ్య గారు ఆకాంక్షించారు.ఝరాసంగం కేతకీ సంగమేశ్వర క్షేత్రం "దక్షిణ కాశీ"గా ప్రసిద్ధి చెందిందని, ఈ పవిత్ర పుణ్యక్షేత్రాన్ని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





**నకిరేకల్**

నార్కట్‌పల్లి మండలం తొండ్లాయి మరియు నెమ్మాని గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు పాల్గొని లబ్ధిదారులకు కార్డులను అందజేశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.ప్రజలకు మరింత పారదర్శకంగా, సులభంగా సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు నిత్యావసర సరుకులు మరియు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందనున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్స్ సంఘం నేత విరాహత్ అలీకి పలువురి పరామర్శ

మాతృ వియోగానికి గురైన తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (ఖఔెజీ) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీని, గత ఆరు రోజులుగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన



జర్నలిస్టులు, ఆయా రాజకీయ పార్టీల ప్రముఖులు, అధికారులు, ప్రజా సంఘాల బాధ్యులు, కార్మిక సంఘాలు, కుల సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో గజ్వేల్ తరలివచ్చి పరామర్శిస్తున్నారు. ఇందులో భాగంగానే సోమవారం నాడు నర్సాపూర్ శాసన సభ్యురాలు సునీతా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ అయోధ్య రెడ్డి, టీ షాట్ సీఈఓ వేణుగోపాల్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాధిక్, ప్రజాపక్షం పత్రిక ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ బి. కిరణ్ కుమార్, స్నేహ విద్యాసంస్థల చైర్మన్ వి. సత్యనారాయణ, తెలంగాణ మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి, సిరిసిల్లా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎల్లారెడ్డి పేట మాజీ సర్పంచ్ నేవూరి వెంకట్ రెడ్డి, గజ్వేల్ మున్సిపల్ చైర్ పర్సన్ గంగిశెట్టి చందన రవి, ఎఎంసి మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ తదితరులు విరాహత్ అలీని పరామర్శించి ఓదార్చారు.

## రేపు ప్రెస్‌మీట్‌కు సన్నాహాలు ..మహాసభకు దళిత న్యాయవాదుల సంపూర్ణ మద్దతు

**కవ్వంపల్లి సత్యనారాయణకు అండగా ఉంటాం**

**జనభేరి మహాసభను విజయవంతం చేస్తాం: దళిత అడ్వకేట్లు**

వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాల ఉమ్మడి జనభేరి మహాసభను విజయవంతం చేసేందుకు వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్‌కు చెందిన దళిత న్యాయవాదులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఆగస్టు 30న హనుమకొండలోని హయగ్రీవాచారి గ్రౌండ్‌లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభ, జిల్లా విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరుతూ వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ గారు సోమవారం వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ కోర్టు ప్రాంగణంలో దళిత న్యాయవాదులను కలిసి సమావేశమయ్యారు.ఈ సందర్భంగా మహాసభ ముఖ్య ఉద్దేశ్యాలు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు, దళితుల అభ్యున్నతి, సామాజిక న్యాయం, సమానత్వం కోసం పార్టీ చేస్తున్న కృషిని న్యాయవాదులకు వివరించారు.దీనిపై స్పందించిన దళిత న్యాయవాదులు మహాసభ విజయవంతానికి తమ సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ గారికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. దళితుల హక్కులు, అభ్యున్నతి, సామాజిక న్యాయం కోసం చేపడుతున్న కార్యక్రమాలకు అండగా నిలుస్తామని పేర్కొన్నారు.అలాగే ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి గారి నాయకత్వానికి మద్దతు ప్రకటిస్తూ, ఆగస్టు 30న నిర్వహించనున్న జనభేరి మహాసభను విజయవంతం చేసేందుకు న్యాయవాదులు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

రేపు ప్రెస్‌మీట్‌కు సన్నాహాలు

మహాసభకు దళిత న్యాయవాదుల సంపూర్ణ మద్దతు అంశంపై కాంగ్రెస్ అడ్వకేట్ లీగల్ సెల్‌కు చెందిన ముఖ్య నాయకులతో ఫోన్‌లో చర్చలు జరిగినట్లు చిలువేరు శ్రీనివాస్ గారు తెలిపారు.




మహాసభకు న్యాయవాదుల మద్దతును అధికారికంగా వెల్లడించేందుకు రేపు ప్రెస్‌మీట్ నిర్వహించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా చిలువేరు శ్రీనివాస్ గారు మాట్లాడుతూ, మహాసభకు దళిత న్యాయవాదులు సంపూర్ణ మద్దతు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం న్యాయవాదులు తమ వంతు పాత్ర పోషిస్తూ మహాసభ విజయవంతానికి సహకరించాలని కోరారు. మద్దతు ప్రకటించిన దళిత న్యాయవాదులందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఆగస్టు 30న హనుమకొండ హయగ్రీవాచారి గ్రౌండ్‌లో నిర్వహించనున్న జనభేరి మహాసభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎస్సీ డిపార్ట్‌మెంట్ శ్రేణులు, న్యాయవాదులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని చిలువేరు శ్రీనివాస్ గారు పిలుపునిచ్చారు.

డాక్టర్ శ్రీ చిలువేరు శ్రీనివాస్
చైర్మన్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్

# సంక్షేమ పథకాలు అర్హులకు చేరేలా క్షేత్రస్థాయిలో పరిశీలన

## మైనారిటీలు, వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి కమిటీలు కీలకం: గుత్తా సుఖేందర్‌రెడ్డి

నల్లగొండ /హైదరాబాద్, ఆగస్టు 24( అన్వేషనేత్రం ప్రతినిధి):తెలంగాణ శాసన మండలి, శాసన సభకు సంబంధించిన మైనారిటీ సంక్షేమం, వెనుకబడిన తరగతుల



సంక్షేమ కమిటీల ప్రారంభ సమావేశం శాసన సభ స్పీకర్ ఛాంబర్‌లో జరిగింది. ఈ సమావేశానికి శాసన మండలి చైర్మన్



గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, శాసన సభ, శాసన మండలి సభ్యులు, కార్యదర్శులు నరసింహాచార్యులు, తిరుపతి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ మైనారిటీ, వెనుకబడిన తరగతుల సంక్షేమ కమిటీల ప్రారంభ సమావేశం జరగడం సంతోషకరమన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసనసభ కమిటీలకు ఎంతో ప్రాధాన్యం ఉందని, ప్రభుత్వ శాఖల పనితీరును సమీక్షించడంతోపాటు సంక్షేమ పథకాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా చూడటంలో కమిటీలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. రాష్ట్రంలో మైనారిటీలు, వెనుకబడిన తరగతుల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం మరింత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఆయా వర్గాలకు విద్య, ఉపాధి, ఆర్థిక అభివృద్ధి రంగాల్లో మరిన్ని అవకాశాలు కల్పించేలా కమిటీలు ప్రభుత్వానికి నిర్మాణాత్మక సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరుతున్నాయా లేదా అనే అంశాన్ని కమిటీలు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. పథకాల అమలులో ఎదురవుతున్న సమస్యలు, లోపాలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వానికి తగిన సిఫారసులు చేయాలని అన్నారు. శాసన మండలి, శాసన సభ సభ్యులు రాజకీయాలకు అతీతంగా సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. కమిటీ సభ్యులు తమ అనుభవం, అవగాహనతో విలువైన సూచనలు అందించి మైనారిటీలు, వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కమిటీలు సమర్థవంతంగా పనిచేసి రాష్ట్రంలోని మైనారిటీలు, వెనుకబడిన తరగతుల సంక్షేమానికి మరింతగా దోహదపడాలని కోరుతూ చైర్మన్లు, సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## వరంగల్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్‌మెంట్ సమీక్ష సమావేశం

**ఆగస్టు 30 మహాసభ విజయవంతానికి సమష్టిగా పనిచేయాలి: జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్**

వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, డివిజన్ అధ్యక్షులు, జిల్లా కార్యవర్గ సభ్యులతో జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆగస్టు 30న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో, ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించనున్న కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై నాయకులకు శ్రీనివాస్ దిశానిర్దేశం చేశారు.ప్రతి మండలంలో ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకుని, మండల స్థాయి నుంచి పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ సభకు పెద్ద సంఖ్యలో తరలించాలని సూచించారు. మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో 50 మంది చొప్పున, డివిజన్ అధ్యక్షుల ఆధ్వర్యంలో 50 మంది చొప్పున పార్టీ శ్రేణులను సమీకరించాలని సూచించారు. అలాగే జిల్లా కార్యవర్గంలో పదవులు పొందిన ప్రతి ఒక్కరూ తమ అనుచర గణం నుంచి కూడా అలాగే ప్రెసిడెంట్ కనీసం 200 మందికి తగ్గకుండా సభకు తీసుకురావాలని స్పష్టం చేశారు.





సభకు కేటాయించిన బాధ్యతలను ప్రతి ఒక్కరూ పూర్తి స్థాయిలో నిర్వహిస్తూ, జన సమీకరణలో నిర్దేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా చేరుకోవాలని చిలువేరు శ్రీనివాస్ సూచించారు.ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలతో సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ముఖ్యంగా హనుమకొండ హయగ్రీవాచారి గ్రౌండ్‌లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎస్సీ డిపార్ట్‌మెంట్ శ్రేణులను పెద్ద సంఖ్యలో సమీకరించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని సూచించారు. పార్టీ అధిష్ఠానం నిర్దేశించిన కార్యక్రమాలను క్రమశిక్షణతో, సమష్టి సమన్వయంతో అమలు చేస్తూ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. సమీక్ష సమావేశంలో జన సమీకరణ, మండలాల వారీగా సన్నాహకాలు, నాయకుల మధ్య సమన్వయం, కార్యక్రమ నిర్వహణ తదితర అంశాలపై ప్రత్యేకంగా చర్చించి, ప్రతి నాయకుడికి అప్పగించాల్సిన బాధ్యతలను స్పష్టంగా వివరించారు.“ఆగస్టు 30న నిర్వహించనున్న మహాసభను విజయవంతం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత. సమష్టి కృషి, సమన్వయంతో భారీ జన సమీకరణ చేపట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి” అని చిలువేరు శ్రీనివాస్ దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు జన్ను గణేష్, ప్రధాన కార్యదర్శి బొమ్మర నరేందర్, 43వ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ సింగారపు స్వాతి, కార్యదర్శులు, డివిజన్ అధ్యక్షులు, జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ శ్రీ చిలువేరు శ్రీనివాస్
చైర్మన్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్

## కూకట్‌పల్లి జోన్‌లో 355 అక్రమ నిర్మాణాలు -- కొంతమంది బిల్డర్ల తప్పులు,,???

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కూకట్‌పల్లి జోన్‌లో 355 అక్రమ నిర్మాణాలను అధికారులు గుర్తించినట్లు ఇటీవల వెలువడిన సమాచారం ఆందోళన కలిగిస్తోంది?బిల్డర్ల అత్యాశే నేడు కొనుగోలుదారులకు శాపంగా మారింది. బిల్డర్ చేసిన తప్పులకు, అక్రమ నిర్మాణాలకు, చట్టబద్ధంగా కొనుగోలు చేసిన ఫ్లాట్ యజమానులు బాధ్యత వహించాల్సిన పరిస్థితి.గేటెడ్ కమ్యూనిటీలు సైతం అనధికారిక నిర్మాణాల జాబితాలోకి రావడం ఆందోళన కలిగించే విషయం. అనుమతులు, నిబంధనలను పక్కనపెట్టి కొంతమంది బిల్డర్లు ప్రభుత్వ వ్యవస్థను తప్పుదోవ పట్టిస్తూ, అధికారులపై ఒత్తిళ్లు లేదా అక్రమ మార్గాలను ఆశ్రయించి అదనపు నిర్మాణాలు చేపట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి.

అయితే ఇక్కడ ప్రధానంగా ఆలోచించాల్సిన విషయం ఏమిటంటే---బిల్డర్లు చేసిన తప్పులకు, నిబంధనలకు విరుద్ధంగా చేసిన నిర్మాణాలకు, డబ్బులు చెల్లించి ఫ్లాట్లు కొనుగోలు చేసిన సాధారణ ప్రజలకు ఇబ్బందులుగత దీ=ూ ప్రభుత్వ హయాంలో కొంతమంది బిల్డర్లు +ంటూ లేదా పరిమిత అంతస్తులకు అనుమతులు తీసుకుని, అక్యూపన్సీ సర్టిఫికెట్ (ాజ) పొందిన తర్వాత కూడా అదనపు అంతస్తులు లేదా ఇతర అనధికారిక నిర్మాణాలు చేపట్టిన సందర్భాలు ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అప్పట్లోనే సంబంధిత అధికారులు కఠినంగా చర్యలు తీసుకుని ఉంటే, ఈరోజు ఇలాంటి పరిస్థితి ఏర్పడేది కాదు.



అక్రమ నిర్మాణాలకు ప్రధాన కారణం:

లి భవన యజమానులు బిల్డింగ్ పర్మిషన్ నిబంధనలను తప్పించుకోవడం

లి అలాగే ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఫీజులు,


లి పన్నులను ఎగవేయడం కోసం అనధికార నిర్మాణాలకు పాల్పడుతున్నట్లు జవీజ వర్గాలు పేర్కొన్నాయిబిల్డర్‌పై చర్యలు తీసుకోవాల్సిన చోట, బిల్డర్‌ను నమ్మి ఫ్లాట్ కొనుగోలు చేసిన అమాయక కొనుగోలుదారులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి రావడం బాధాకరం. తమ జీవితకాల సంపాదనను పెట్టుబడిగా పెట్టి ఇల్లు కొనుగోలు చేసిన వారికి ఇప్పుడు అనిశ్చితి ఏర్పడుతోంది.అధికారులు గుర్తించిన 355 అక్రమ నిర్మాణాల విషయంలో బిల్డర్ల బాధ్యత, అధికారుల పర్యవేక్షణ లోపం, కొనుగోలుదారుల హక్కులు అనే మూడు అంశాలను సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.అక్రమ నిర్మాణాలపై చర్యలు తప్పనిసరి. అయితే అదే సమయంలో కొనుగోలు చేసిన ఫ్లాట్ యజమానులకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం ప్రత్యేక రక్షణ కల్పించాలి. బిల్డర్ చేసిన తప్పుకు కొనుగోలుదారుడిని శిక్షించడం న్యాయసమ్మతం కాదు.అదేవిధంగా, భవిష్యత్తులో ఫ్లాట్ లేదా ఇల్లు కొనుగోలు చేసే ప్రతి ఒక్కరూ బిల్డింగ్ పర్మిషన్, అనుమతించిన అంతస్తులు, ాఎఎబజూఖఅఎఎ జవతీఅటఱఎఛీవ (ాజ), నిర్మాణ అనుమతులు మరియు సంబంధిత ప్రభుత్వ రికార్డులను పూర్తిగా పరిశీలించిన తర్వాతే కొనుగోలు చేయాలి.బిల్డర్ల అక్రమాలకు అడ్డుకట్ట వేయాలి... కానీ వారి తప్పులకు అమాయక కొనుగోలుదారులు బలికాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

మీ
గాదె శివ కూకట్పల్లి కాంగ్రెస్ యువజన నాయకుడు


వైద్యం కోసం ఏ కుటుంబం రోడ్డున పడకూడదు.జబ్బులతో ఏ కుటుంబం అప్పులపాలు కాకూడదు.డబ్బులు లేవని ఏ ఒక్కరి ప్రాణం పోకూడదు.
ఆరోగ్యం కోసం చేయిచాచే పరిస్థితికి దిగజారకూడదు.
ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా..
పేదవాళ్ళ వైద్యానికి “చేయూత”
“రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం”తో రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం.మన “చేయూత” – మన “ప్రజా ప్రభుత్వం”.

మీ
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్



RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# అంతరిక్ష రంగంలో అంకుర సంస్థల శకం




చంద్రయాన్-3 జాబిల్లి దక్షిణ ధ్రువ ప్రాంతానికి సమీపంలో సాఫ్ట్ ల్యాండింగ్ చేసింది. ఈ విజయాన్ని పురస్కరించుకుని ఆ రోజును జాతీయ అంతరిక్ష దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. ఇస్రో ఘనతలతోపాటు, దేశీయ అంతరిక్ష రంగంలో ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యం ఎంతమేర బలపడిందన్నదీ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. 1969లో ఏర్పాటైన ఇస్రో 1975 లో ఆర్యభట్ట ఉపగ్రహంతో మొదలుపెట్టి, స్వదేశీ పిఎస్ఎల్వి, జిఎస్ఎల్వి రాకెట్ల దాకా ఎదిగింది. 2008లో చంద్రయాన్-1, 2013లో మంగళ్‌యాన్ ప్రయోగాలు అంతర్జాతీయ గుర్తింపు తెచ్చాయి. 2025లో స్పేడెక్స్‌ద్వారా రెండు ఉపగ్రహాల స్వయంచాలక డాకింగ్, అన్‌డాకింగ్ సాంకేతికతలను ప్రదర్శించి, ఈ ఘనత సాధించిన నాలుగో దేశంగా భారత్ నిలిచింది. 2020లో చేపట్టిన అంతరిక్ష రంగ సంస్కరణలు కీలక మలుపుగా మారాయి. ప్రైవేట్ సంస్థలకు అవకాశాలు కల్పించేందుకు ఇన్-స్పేస్ (×చీ-ూ×ూజవ) ఏర్పాటైంది. 2023లో ప్రకటించిన ఇండియన్ స్పేస్ పాలసీ భాగస్వాముల బాధ్యతలను మరింత స్పష్టం చేసింది. గతంలో పూర్తిగా ప్రభుత్వ గుత్తాధిపత్యంలో ఉన్న ఈ రంగంలో ఇప్పుడు ఉపగ్రహాల తయారీ, ప్రయోగ వాహనాలు, గ్రౌండ్ స్టేషన్లు, ఎర్త్ అబ్జర్వేషన్, స్పేస్ డేటా అనలిటిక్స్ వంటి విభాగాల్లో ప్రైవేట్ సంస్థలు చురుగ్గా పనిచేస్తున్నాయి. ఇది కేవలం సంస్థలకు అనుమతులు ఇవ్వడం కాదు. ప్రభుత్వ నియంత్రణ వ్యవస్థ నుంచి ప్రభుత్వం -పరిశ్రమ భాగస్వామ్య వ్యవస్థ వైపు జరుగుతున్న మార్పు. 2014లో దేశంలో అంతరిక్ష అంకుర సంస్థలు దాదాపు లేని స్థాయి నుంచి 2026 నాటికి వీటి సంఖ్య సుమారు 440కు చేరింది. ఇన్-స్పేస్ ఇప్పటివరకు 52 నాన్-గవర్నమెంట్ ఎంటిటీలకు 113 అనుమతులు మంజూరు చేసింది. 2026 మార్చి 31 నాటికి సమీకృత పెట్టుబడులు 618.5 మిలియన్ డాలర్లకు చేరాయి. 2021- 22లో ఇది కేవలం 100.5 మిలియన్ డాలర్లు మాత్రమే. ఒక్క 2026లోనే 187 మిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చాయి. రూ. 1,000 కోట్ల అంతరిక్ష్ వెంచర్ క్యాపిటల్ ఫండ్, రూ. 500 కోట్ల టెక్నాలజీ అడాప్షన్ ఫండ్ (టిఎఎఫ్)లను కేంద్రం ఏర్పాటు చేసింది.- ఎన్ఎస్ఐఎల్ ద్వారా 83 సాంకేతికతలకు సంబంధించి 118 టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ అగ్రిమెంట్లు కుదిరాయి. 2024లో ఉపగ్రహాల తయారీలో 100 శాతం వరకు ఎఫ్‌డిఐకి కేంద్రం అవకాశం కల్పించింది. 'ప్రభుత్వం -ప్రైవేట్ భాగస్వామ్యంతో ఎర్త్ అబ్జర్వేషన్ పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (ఇఒపిపిపి) వంటి కార్యక్రమాలు కూడా ముందుకు వస్తున్నాయి. అగ్నికుల్ కాస్మోస్, స్కైరూట్ ఏరోస్పేస్, పిక్సెల్, ధ్రువ స్పేస్, దిగంతర, బెల్లాట్రిక్స్ ఏరోస్పేస్, గెలాక్స్‌ఐ, పియర్‌సైట్ వంటి సంస్థలు ఈ జాబితాలో ముందు వరుసలో ఉన్నాయి. ఇవన్నీ ఒకే విభాగంలో పనిచేయడం లేదు - చిన్న ఉపగ్రహాల తయారీ నుంచి ప్రొపల్షన్ వ్యవస్థల దాకా, ఎర్త్ అబ్జర్వేషన్ నుంచి గ్రౌండ్ స్టేషన్ సేవల దాకా అనేక విభాగాల్లో విస్తరిస్తున్నాయి. అంతరిక్ష మిషన్ విజయానికి రాకెట్, ఉపగ్రహం ఎంత ముఖ్యమో భూమిపై ఉండే గ్రౌండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా అంతే కీలకం. ఉపగ్రహాన్ని ట్రాక్ చేయడం, కమాండ్ చేయడం, టెలిమెట్రీ స్వీకరించడం, మిషన్ కంట్రోల్ నిర్వహించడం వంటి కార్యకలాపాలకు గ్రౌండ్ స్టేషన్లు అవసరం. ఉపగ్రహాల సంఖ్య పెరిగే కొద్దీ ప్రపంచవ్యాప్తంగా గ్రౌండ్ స్టేషన్ల అవసరం పెరుగుతోంది. దీంతో భారత కంపెనీలకు దేశీయ మార్కెట్‌తో పాటు అంతర్జాతీయ మార్కెట్‌లోనూ అవకాశాలు ఏర్పడుతున్నాయి. గ్రౌండ్ స్టేషన్-యాజ్- ఏ -సర్వీస్, శాటిలైట్ బస్-యాజ్ -ఏ- సర్వీస్ వంటి నమూనాలు రాబోయే రోజుల్లో మరింత విస్తరించే అవకాశం ఉంది. అంతరిక్ష పరిశ్రమ అభివృద్ధి కేవలం కేంద్ర ప్రభుత్వ బాధ్యతగా మిగలడం లేదు. తయారీ క్లస్టర్లు, పరీక్షా సదుపాయాలు, భూమి, విద్యుత్, నైపుణ్య మానవ వనరులు అందుబాటులో ఉంటే రాష్ట్రాల్లోనూ స్పేస్ ఇండస్ట్రియల్ క్లస్టర్లు ఏర్పడే అవకాశం ఉంది. భవిష్యత్తులో స్పేస్‌టెక్ పెట్టుబడుల కోసం రాష్ట్రాల మధ్య పోటీ పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. అంకుర సంస్థల సంఖ్య పెరగడం ఒక విషయం. వాటిలో ఎన్ని వాణిజ్యంగా నిలదొక్కుకుంటాయన్నది మరో విషయం. భారీ పెట్టుబడులు, సుదీర్ఘ అభివృద్ధి కాలం, ప్రయోగాల్లో ప్రమాదం, లైసెన్సింగ్, భద్రతా నిబంధనలు, అంతర్జాతీయ పోటీ వంటివి ముందున్న ప్రధాన అడ్డంకులు. ప్రయోగశాల స్థాయి సాంకేతికతను వాణిజ్య ఉత్పత్తిగా మార్చడమే అసలైన పరీక్ష. ఒక రాకెట్ ప్రయోగం విఫలమైతే అది మొత్తం కంపెనీ వైఫల్యం కాదు; అలాగే సాంకేతిక విజయం వాణిజ్య విజయానికి హామీ కాదు. రాబోయే దశాబ్దంలో చిన్న ఉపగ్రహ ప్రయోగాల నుంచి పెద్ద ఉపగ్రహ సమూహాల వరకు, గ్రౌండ్ స్టేషన్ సేవల నుంచి ఇన్- ఆర్బిట్ సర్వీసింగ్ వరకు కొత్త మార్కెట్లు ఏర్పడే అవకాశం ఉంది. తయారీతోపాటు డేటా, సాఫ్ట్‌వేర్, మిషన్ ఆపరేషన్స్ వంటి డౌన్‌స్ట్రీమ్ రంగాలూ పెద్ద మార్కెట్లుగా మారవచ్చు. ప్రభుత్వ రంగం పరిశోధన, విధాన నిర్ణయాల్లో కీలక పాత్ర పోషిస్తుండగా, ప్రైవేట్ రంగం ఆ మద్దతును ఉత్పత్తులు, సేవలు, ఉపాధి, ఎగుమతులు, అంతర్జాతీయ వ్యాపారంగా మలచాల్సి ఉంది. ఇస్రో పరిశోధన శక్తి.. ప్రభుత్వం విధాన శక్తి.. ప్రైవేట్ రంగం వాణిజ్య శక్తి.. యువత ఆవిష్కరణ శక్తి. అయితే, ఈ నాలుగు శక్తులు కలిసినప్పుడే భారత్ ప్రపంచ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థలో మరింత బలమైన స్థానాన్ని సంపాదించగలదు. ప్రభుత్వం విధానాలు, మౌలిక వసతులు, పరిశోధనకు మద్దతు ఇస్తూ.. ప్రైవేట్ రంగం ఆ సామర్థ్యాన్ని వాణిజ్య విజయంగా మార్చగలిగితే భారతదేశం ప్రపంచ అంతరిక్ష పరిశ్రమలో మరింత కీలకమైన స్థానాన్ని సంపాదించగలదు. అయితే జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా ఈ ప్రభుత్వ-ప్రైవేట్ సమన్వయమే చర్చనీయాంశంగా మారనుంది.

# భారత ఇంధన ఎగుమతులు పెరుగుదల

**న్యూఢిల్లీ :**

రష్యా రిఫైనరీలపై దాడులు తీవ్రం కావడంతో ప్రపంచ ఇంధన మార్కెట్‌లో తీవ్ర ఇబ్బందులు మొదలయ్యాయి. దీంతో ఆ కొరతను భర్తీ చేయడానికి భారత్ తన ఇంధన ఉత్పత్తుల ఎగుమతులను వేగవంతం చేసింది. ప్రైవేటు రంగంలోని రిలయన్స్ ఇండిస్ట్రీస్, నయారా ఎనర్జీ సంస్థలు బ్రెజిల్, తుర్కియే, యుఎఇ, పలు ఆఫ్రికా దేశాలకు భారీగా ఎగుమతి చేస్తున్నాయి. ఇప్పటి వరకు ఆయా దేశాలు రష్యాలో శుద్ధి చేసిన ఇంధనంపై ఇన్నాళ్లూ ఆధారపడ్డాయని ఎకనామిక్ టైమ్స్ కథనంలో పేర్కొంది. చమురు శుద్ధి సామర్థ్యం దెబ్బతినడంతో రష్యా దేశీయ అవసరాలపైనే ఎక్కువ దృష్టి సారించింది. శీతాకాలం సమీపిస్తుండటంతో.. రష్యాలో చమురు అవసరాలు భారీగా పెరగనున్నాయి. దీంతో సెప్టెంబర్ నెలలో రోజుకు రెండు లక్షల బ్యారెళ్ల ఇంధన ఎగుమతులను తగ్గించిందని క్లెప్లర్ నివేదికలో వెల్లడించింది. రిఫైనరీలు దెబ్బతినడం, పెట్రోల్, డీజిల్ ఎగుమతులపై నిషేధం వంటివి ప్రభావం చూపాయని ఆ సంస్థ నిపుణులు వెల్లడించారు. భారత్ నుంచి బ్రెజిల్‌కు శుద్ధి చేసిన ఇంధన ఎగుమతులు పెరిగి రోజుకు 97 వేల బ్యారెళ్లకు చేరాయి. ఆగస్టులో ఇవి కేవలం 40 వేల బ్యారెళ్లు మాత్రమే ఉన్నాయి. ఇక మన దేశం నుంచి తుర్కియేకు కూడా ఎగుమతులు అంతకు ముందు నెలతో పోలిస్తే 20 వేల బ్యారెళ్ల నుంచి 56 వేల బ్యారెళ్లకు చేరాయి. గతేడాది అసలు మన దేశం నుంచి తుర్కియేకు చమురు ఎగుమతి చేయలేదు. పై రెండు దేశాలకు అధికంగా రిలయన్స్ ఇండిస్టీస్ నుంచి ఎగుమతులు అవుతున్నాయి.



## కార్ల అమ్మకాలకు జిఎస్‌టి జోష్

ఇక యుఎఇకి భారత్ నుంచి శుద్ధి చేసిన ఇంధన ఎగుమతి పెరిగింది. ఆగస్టులో 1.4 లక్షల బ్యారెళ్లు కొనుగోలు చేయగా.. సెప్టెంబర్‌లో 2.01 లక్షల బ్యారెళ్లకు చేరడం గమనార్హం. మొత్తంగా భారత్ నుంచి శుద్ధి చేసిన ఇంధన ఎగుమతులు గత నెల ఏకంగా 14 శాతం పెరిగి రోజుకు 1.59 మిలియన్ పీపాలుగా నమోదయ్యాయి.

# కంపెనీ అవసరాలు తీర్చలేని వారు ఇంటికే

## చర్యలు ప్రారంభించిన టిసిఎస్

**న్యూఢిల్లీ :**

ప్రఖ్యాత ఐటి సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) లేఆఫ్‌ల ప్రక్రియను ప్రారంభించింది. ప్రస్తుత ఆటోమేషన్ యుగంలో కంపెనీ అవసరాలను తీర్చలేని ఉద్యోగులను ఇంటికి పంపిస్తోంది. అయితే, దీర్ఘకాలం కంపెనీతో అనుబంధం కలిగిన ఉద్యోగులకు మాత్రం దాదాపు రెండేళ్ల వేతనం పరిహారంగా చెల్లించనుంది. ఈ ఏడాది జులైలో ప్రకటించిన 12 వేల మందికి లేఆఫ్‌ల ప్రకటనలో భాగంగా ఈ ప్రక్రియను చేపట్టింది. క్లయింట్ అవసరాలు తీర్చలేని, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నైపుణ్యాలు లేని ఉద్యోగులను టిసిఎస్ తొలగిస్తోంది.

ఇందులో భాగంగా మూడు నెలల నోటీసు పీరియడ్ ఇస్తోంది. అంటే ఆ మూడు నెలలకు కంపెనీ వేతనంగా చెల్లిస్తుంది. దీనికి అదనంగా ఆరు నెలల నుంచి 2 ఏళ్ల వరకు వేతనాన్ని పరిహార ప్యాకేజీ కింద చెల్లించనుంది. అయితే, ఎవరైతే 8 నెలలకు మించి బెంచ్‌పై ఉంటారో వారికి 'సింప్లర్ ప్యాకేజీ' మాత్రమే చెల్లిస్తారు. అంటే నోటీసు పీరియడ్ వేతనాన్ని మాత్రమే చెల్లిస్తారు.

## గరిష్టంగా రెండేళ్లు

కంపెనీలో 10-15 ఏళ్లుగా ఉద్యోగం చేస్తూ తాజా లేఆఫ్‌లలో ఉద్యోగం కోల్పోయిన వారికి ఏడాదిన్నర వేతనాన్ని పరిహారంగా చెల్లిస్తారు. అదే 15 ఏళ్లు దాటిన వారికి గరిష్టంగా రెండేళ్ల వేతనంగా ఇస్తారు. దీంతోపాటు అదనంగా ఔట్‌ప్లేస్‌మెంట్ సేవలు లభిస్తాయి. అవసరమైన వారికి టిసిఎస్ కేర్స్ ప్రోగ్రామ్ కింద మానసిక ఆరోగ్యానికి సంబంధించిన చికిత్స లేదా థెరపీని అందిస్తారు. దీంతో పాటు రిటైర్మెంట్‌కు దగ్గరపడిన వారికి ముందస్తు ఉద్యోగ విరమణకు టిసిఎస్ అవకాశం కల్పిస్తోంది. వీరికి 6 నెలల నుంచి 2 ఏళ్ల వరకు వేతనాన్ని పరిహార ప్యాకేజీ చెల్లించడంతోపాటు బీమా ప్రయోజనాలను కల్పిస్తారు.




RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# పాత జిఎస్టి చివరి నెల ఆదాయం 3,653 కోట్లు

**అమరావతి :**

పాత జిఎస్టి ధరల మేరకు సెప్టెంబర్ నెలలో 3,653 కోట్లు వసూలైంది. ఈ ధరల మేరకు ఇదే చివరి నెల కావడం విశేషం. అయితే గత నెలలో చివరి తొమ్మిది రోజులు కొత్త జిఎస్ టి స్లాబులు అమలులోకి వచ్చినప్పటికీ మెజార్టీ రోజులు పాత స్లాబుల్లోనే ఉన్నాయి,. దీంతో ఆ నెలలో వచ్చిన ఆదాయాన్ని అంతా పాత జిఎస్టి కిందకే లెక్క వేసినట్లు అధికారులు చెబుతున్నారు. అక్టోబర్ కు సంబంధించి గణాంకాలు నవంబర్ లో సిద్ధమవుతాయని, వాటి ఆధారంగా కొత్త జిఎస్ టి స్లాబుల వల్ల కలిగే లాభ నష్టాలను అంచనా వేయడం సాధ్యమవుతుందని అంటున్నారు. తాజాగా వాణిజ్య పన్నులశాఖ వెల్లడించిన వివరాల మేరకు సెప్టెంబర్ 3,653 కోట్లు జిఎస్టిగా సమకూరింది. గత ఏడాది సెప్టెంబర్ నెల్లో 3,506 కోట్లు వసూలు కాగా, తాజా ఆదాయం సుమారుగా 650 కోట్లు ఎక్కువగా వచ్చింది. ఈ ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్ వరకు మొత్తం పన్నుల వసూళ్లు 26,685 కోట్లుగా తేలింది. ఇందులో జిఎస్టి ద్వారా 17,556 కోట్లు రాగా, రద్దయిన పాత పన్ను చట్టాల ద్వారా 127 కోట్లు, పెట్రోలియం ఉత్పత్తుల ద్వారా వచ్చే వ్యాట్ నుంచి 8,245 కోట్లు, మద్యంపై వ్యాట్ ద్వారా 494 కోట్లు, వృత్తి పన్ను ద్వారా 264 కోట్లు వచ్చినట్లు తేల్చారు. గత ఏడాది సెప్టెంబర్ వరకు పోల్చిచూస్తే పెట్రో ఉత్పత్తుల ద్వారా మాత్రం కేవలం 1.72 శాతమే ఆదాయం పెరగడం గమనార్హం. 2024లో 8,105 కోట్లు రాగా, ఈ ఏడాది 8,245 కోట్లు మాత్రమే పన్ను రూపంలో చేతికందింది.

## రెట్టింపైన వసూళ్లు

జిఎస్టి అమలు ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు జిఎస్టి వసూళ్లు రెట్టింపయ్యాయి. గతేడాది కన్నా ఈ సెప్టెంబర్ లోనే కొంత వసూళ్లు పెరగడం విశేషం. 2017 సెప్టెంబర్లో 1,802 కోట్లు జిఎస్టి రూపంలో రాగా, 2018లో 2,023 కోట్లు, 2019లో 1,985 కోట్లు చేతికందాయి. ఆ తరువాత క్రమంగా పెరుగుతూ 2023 నాటికి 3,658 కోట్లుగా వసూళ్లు నమోదైంది.




,తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ అనుముల రేవంత్ రెడ్డి అన్న గారు లండన్ పర్యటనను విజయవంతంగా ముగించుకొని హైదరాబాద్ చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్న గారిని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ జ లాజ్ ప్రభుత్వ పెద్దలతో కలిసి స్వాగతం పలికిన సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ గారు
హైదరాబాదును అంతర్జాతీయ నాలెడ్జ్ హబ్ గా మార్చడమే లక్ష్యంగా లండన్ లోని ప్రతిష్టాత్మక ఆక్స్ ఫర్డ్ కేంబ్రిడ్జ్ వంటి ప్రముఖ విశ్వవిద్యాలయాల ప్రపంచ స్థాయి విద్య పరిశోధన ఆవిష్కరణలకు హైదరాబాద్ ను కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా మరో ముందడుగు
జయహో కాంగ్రెస్ జయహో రేవంతన్న గారు

# పర్యటనను అడ్డుకోవడమంటే తెలంగాణ పట్ల వివక్ష ప్రదర్శించడమే

అమెరికా పర్యటనకు అనుమతిని రాజకీయ కారణాలతో తిరస్కరించిన కేంద్ర ప్రభుత్వ వైఖరిని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రైజింగ్ 2047 దార్శనికతలో భాగంగా రాష్ట్ర అభివృద్ధి కోసం ఒక స్పష్టమైన లక్ష్యంతో తలపెట్టిన ఈ పర్యటనను అడ్డుకోవడమంటే తెలంగాణ పట్ల వివక్ష ప్రదర్శించడమేనని నిరసనను వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి గారి అమెరికా పర్యటనను తిరస్కరించడంపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు, మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, తుమ్మల నాగేశ్వర రావు గారు, ధనసరి అనసూయ సీతక్క గారు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారితో పాటు ఎంపీలు కుందూరు రఘువీర్ రెడ్డి అనిల్ యాదవ్ ప్రభుత్వవిప్ అది శ్రీనివాస్ ప్రభుత్వ విప్ వేముల వీరేషం ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి గారు మీడియా సమావేశంలో మాట్లాడారు. అమెరికా పర్యటనకు సంబంధించి సమగ్ర వివరాలను కేంద్ర విదేశీ మంత్రిత్వ శాఖకు తెలియజేయడం జరిగింది. ఈ పర్యటనలో రహస్యాలేమీ లేవు. దాపరికం లేదు. రాజకీయ కారణాలతో అనుమతి తిరస్కరిస్తున్నామని చెప్పడం 4 కోట్ల తెలంగాణ ప్రజలను అవమానించడమే. తెలంగాణ ప్రభుత్వం ఈ పరిణామాలను ముక్తకంఠంతో ఖండిస్తుంది. దీనిపై కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ నిరసన తెలియజేస్తుంది" అని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు పేర్కొన్నారు. తెలంగాణ పట్ల వివక్ష చూపడమే. తెలంగాణ పట్ల చులకన భావం, చిన్నచూపు సరికాదు. రాజకీయ కారణాలతో పర్యటనను తిరస్కరించడమంటే ఏంటి. దేశ ఫెడరల్ స్ఫూర్తికి పూర్తి విరుద్ధం. దీనిని ముక్తకంఠంతో ఖండిస్తున్నాం" అని అన్నారు. ఫెడరల్ వ్యవస్థలో ఇలాంటి ధోరణులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సత్సంబంధాలను చెడగొడుతుందని వ్యాఖ్యానించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సిద్ధాంత వైరుధ్యాలు ఉండొచ్చు. కానీ సత్సంబంధాలు ఉండాలి. తెలంగాణ ముఖ్యమంత్రి అమెరికా పర్యటనను తిరస్కరించడాన్ని వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో లేవనెత్తుతామని చెప్పారు. పెట్టుబడులను ఆకర్షించడం, టెక్నాలజీ ప్రమోషన్‌లో భాగంగా ఈ ఏడాది నిర్వహించబోయే ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్‌లో భాగస్వామ్యం కావాలని ఆహ్వానించడానికి అమెరికా పర్యటన తలపెట్టామని వివరించారు. వైబ్రెంట్ గుజరాత్ పేరుతో పెట్టుబడుల కోసం గుజరాత్ సీఎం గారి పర్యటనకు అనుమతించి తెలంగాణ ముఖ్యమంత్రి పర్యటనకు నిరాకరించడమేంటని ప్రశ్నించారు. తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్య సాధనకు అనుగుణంగా, వికసిత్ భారత్ 2047 ఆలోచనల మేరకు దేశం ఆర్థికంగా వృద్ధిని సాధించాలన్న ఆలోచనతో విద్య, క్రీడలు, ఇతర రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించడానికి అమెరికా పర్యటన తలపెట్టామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ వైఖరితో తెలంగాణకు రావలసిన పెట్టుబడులు రాకుండా పోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా తెలంగాణ రైజింగ్ లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించాలని భావించి, ప్రణాళికాబద్ధంగా పెట్టుబడులను ఆకర్షించడానికి ఒక స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళుతున్నాం. ఇందులో భాగంగానే విదేశాంగ మంత్రిత్వ శాఖను సంప్రదించి విదేశీ పర్యటన ఖరారు చేసుకోవడం గతంలోనూ, ఇప్పుడూ జరుగుతోంది. దురదృష్టవశాత్తు ఇంగ్లండ్ దేశానికి అనుమతించి అమెరికాకు తిరస్కరించారు. తిరస్కరించడమే




కాకుండా తమ పర్యటనపై అవాస్తవాలతో కూడిన ఆరోపణలు చేస్తూ తప్పుదోవ పట్టించే విధంగా కొందరు మాట్లాడుతున్నారు. పర్యటనకు సంబంధించిన వివరాలు ఇవ్వలేదన్న ఆరోపణలు చేస్తున్నందున, విదేశీ పర్యటనకు సంబంధించి క్లియరెన్స్ కోసం చేసిన దరఖాస్తులో స్పష్టంగా చెప్పా"మన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు విదేశాంగ మంత్రిత్వ శాఖకు చేసిన దరఖాస్తు అంశాలను చదివి వినిపించారు. తాను తలపెట్టింది అధికారిక పర్యటన. అధికార పర్యటన సందర్భాల్లో ఆయా దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలు పర్యవేక్షిస్తాయి. ఇందులో దాపరికం ఉండదు. రాయబార కార్యాలయ అధికారులు పర్యటనను పర్యవేక్షించడమే కాకుండా ప్రతి సమావేశంలోనూ పాల్గొంటారు. ప్రతి సమావేశంలో చర్చించిన అంశాలన్నింటిపైనా రాయబార కార్యాలయాల అధికారులు కేంద్ర ప్రభుత్వానికి నివేదిస్తారు. ఈ విషయాలన్నీ విదేశాంగ మంత్రి గారికి తెలుసు. విదేశాంగ మంత్రి గారు గతంలో విదేశాంగ శాఖలో కార్యదర్శిగా కూడా పనిచేశారు. వారికి అన్ని విషయాలు తెలుసు. విద్య, క్రీడలు, పెట్టుబడుల కోసం ఈ పర్యటన తలపెట్టాం. వచ్చే డిసెంబర్‌లో హైదరాబాద్‌లో నిర్వహించే ఇన్వెస్ట్ మెంట్ సమ్మిట్‌లో పాల్గొనాల్సిందిగా ఆహ్వానం పలకడానికి, ప్రతిష్టాత్మకమైన విద్యాలయాలను హైదరాబాద్ ఆహ్వానించాలని ఈ పర్యటన లక్ష్యం. ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలు, పొటెన్షియల్ పార్ట్‌నర్‌షిప్‌ల కోసం, ముఖ్యంగా విద్య, క్రీడలు, పెట్టుబడులకు సంబంధించిన పర్యటన ఉద్దేశాలను చాలా స్పష్టంగా తెలియజేశాం. వైబ్రెంట్ గుజరాత్ పేరుతో రోడ్ షోల కోసం గుజరాత్ సీఎం గారికి అమెరికా, కెనడా దేశాల పర్యటనకు అనుమతించి, విద్య, క్రీడా రంగంలో పెట్టుబడులకు ఆకర్షించడానికి తెలంగాణ ముఖ్యమంత్రి పర్యటనను ఎందుకు తిరస్కరించారని ప్రశ్నించారు. పైగా ఇంగ్లండ్ దేశం వెళ్లిన తర్వాత మధ్యలో తిరస్కరించడమేంటని" అడిగారు. లండన్ పర్యటనలో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ లండన్, లండన్ బిజినెస్ స్కూల్ వారితో చర్చలు జరిపాం. సానుకూల వాతావరణంలో చర్చలు జరిగాయి. వారు కొన్ని షార్ట్ టర్మ్ కోర్సులను ప్రారంభించే విషయం పరిశీలిస్తామని చెప్పారు. త్వరలో ఒప్పందాలు చేసుకోబోతున్నాం. అమెరికా, యూకేల్లోని విశ్వవిద్యాలయాల్లో చదువుకోవాలంటే కోట్ల రూపాయలు ఖర్చుచేయాల్సి వస్తోంది. విదేశీ విద్యకు రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్‌షిప్ అందించి ప్రోత్సహిస్తున్నప్పటికీ అది సరిపోవడం లేదు. కాబట్టి ఆ వర్సిటీలను ఇక్కడికి ఆహ్వానించడం ద్వారా ఉత్తమమైన విద్యను అందించడానికి వీలవుతుందని ఆలోచన చేశాం. 2034 నాటికి 1 ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ల ఆర్థిక శక్తిగా తెలంగాణ ఎదగాలన్న లక్ష్యం కోసం పర్యటన పెట్టుకుంటే తిరస్కరించడమంటే ఇది 4 కోట్ల ప్రజలకు జరిగిన అవమానం. ఆక్షేపనీయం. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడం. డిసెంబర్‌లో నిర్వహించే ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్‌లో పాల్గొనడానికి ఆహ్వానించాలంటే ఆయా సంస్థలు, విద్యాలయాలను నాలుగైదు నెలల ముందే ఆహ్వానాలను అందించాల్సి ఉంటుంది. వారికి తగిన సమయం ఇవ్వాల్సి ఉంటుంది. తెలంగాణ లక్ష్యాలను ఆపలేరు. ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ కోసం ఆహ్వానాలను అందించడానికి అధికారులను పంపించాం" అని ముఖ్యమంత్రి గారు తెలిపారు.

# ప్రభుత్వ ఆదేశానుసారం నేటి నుండి వన మహోత్సవం

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు: 24 ( అన్వేషనేత్రం):**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం మేరకు వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈనెల 25 నుండి సామూహిక మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి నాటిన ప్రతి మొక్క బతికేలా సంరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వనమహోత్సవం పై జిల్లా కలెక్టర్లు, అటవీ ,దేవాదాయ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో మాస్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని , మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల పరిధిలోని నర్సరీల్లో అందుబాటులో ఉన్న మొక్కలను వార్డులు , గ్రామాల వారీగా నాటేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. ఒక్కొక్క మండలంలో 10 వేల మొక్కలకు తక్కువ కాకుండా నాటించాలని, అన్ని మండలాలలో 150 మందికి తక్కువ కాకుండా లేబర్ మొబలైజేషన్ చేయాలని ఆశ్రమ పాఠశాలలు, ఇన్స్టిట్యూషన్స్, అటవీ ప్రాంతంలో మొక్కలు నాటడంతో పాటు, వాటిని సంరక్షించడం అత్యంత ముఖ్యమని, నాటిన ప్రతి మొక్క బతికేలా అధికారులు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని అన్నారు. అంతకుముందు రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున మొక్కలు నాటేందుకు ఉన్న అనుకూల పరిస్థితులను సద్వినియోగం చేసుకోవాలని,ఇందులో భాగంగా వనమహోత్సవం కింద ఈనెల 25 నుండి ప్రారంభం కానున్న




మాస్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని చేపట్టి సెప్టెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని, వన మహోత్సవం ద్వారా అటవీ కవరేజీని మరింత పెంచేలా చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు తదితర ప్రాంతాల్లో విస్తృతంగా మొక్కలు నాటాలని, మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రజాప్రతినిధులను , మహిళా సంఘాలు, మున్సిపల్ చైర్మన్లు తదితరులను కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని చెప్పారు. నాటిన ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేసి టీజీ ఫారెస్ట్ పోర్టల్‌లో వివరాలను అప్‌లోడ్ చేయాలని , పట్టణ ప్రాంతాల్లో అటవీ విస్తీర్ణం తక్కువగా ఉన్నందున అక్కడ ఎక్కువగా మొక్కలు నాటాలని, ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో విస్తృతంగా పచ్చదనం పెంచాలని ,ప్రతి ఇంటికి రెండు మొక్కలు అందించేలా చర్యలు చేపట్టడంతో పాటు, దేవాలయాల్లో ప్రత్యేకమైన మొక్కలు నాటాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు స్థానిక జిల్లా అటవీ శాఖ అధికారి ధమోదరరెడ్డి, జిల్లా పరిషత్ సి ఇ ఓ శిరీష, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య , సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారు.




ఈ నెల 25 న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న వనమహోత్సవంపై అధికారులతో జూమ్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ గారు.

దొంతుల రాజేష్ నేత
వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్

# విద్యుత్ రంగ బలోపేతానికి పెద్దపీట

**దావాజిపల్లిలో 33/11 కేవీ సబ్‌స్టేషన్ ప్రారంభం**

వనపర్తి జిల్లా : రాష్ట్రంలో విద్యుత్, రహదారులు, సాగునీటి మౌలిక వసతులను బలోపేతం చేసి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వనపర్తి జిల్లా పాన్గల్ మండలం దావాజిపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. కొత్త సబ్‌స్టేషన్లు, విద్యుత్ లైన్ల ఏర్పాటుతో పాటు సరఫరా వ్యవస్థను ఆధునికీకరిస్తున్నామని చెప్పారు. రైతులు, గృహ, వాణిజ్య వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

**లో-వోల్టేజీ సమస్యలకు పరిష్కారం**

దావాజిపల్లిలో 33/11 కేవీ ఉపకేంద్రం అందుబాటులోకి రావడంతో పరిసర గ్రామాలకు విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడుతుందని మంత్రులు తెలిపారు. లో-వోల్టేజీ సమస్యలు, విద్యుత్ అంతరాయాలు తగ్గడంతో పాటు సరఫరా వ్యవస్థపై ఒత్తిడి తగ్గుతుందన్నారు. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ నాణ్యంగా అందడంతో రైతులకు ప్రయోజనం కలుగుతుందని చెప్పారు.

**రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యం**

జిల్లాలో ప్రాంతంలో రహదారుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మెరుగైన రహదారి సౌకర్యాలతో రైతులు తమ పంటలను మార్కెట్లకు సులభంగా తరలించేందుకు వీలవుతుందని, గ్రామీణ ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి ఇది దోహదపడుతుందని తెలిపారు. రహదారుల అభివృద్ధి ద్వారా ప్రజలకు రవాణా ఇబ్బందులు తగ్గుతాయన్నారు.

**పర్యాటకంతో ఉపాధి అవకాశాలు**

పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసి స్థానికంగా ఉపాధి అవకాశాలను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పర్యాటక మౌలిక వసతులు మెరుగుపడితే స్థానిక యువతకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మరింత ఊతమివ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

**సాగునీటి ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం**

సాగునీటి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రులు తెలిపారు. భవిష్యత్‌లో సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం దిశగా కృషి చేస్తున్నామని చెప్పారు. సాగునీటి వసతులు మెరుగుపడితే రైతులకు సాగు భరోసా పెరగడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తి కూడా పెరుగుతుందని పేర్కొన్నారు. విద్యుత్, రహదారులు, సాగునీరు, పర్యాటక రంగాల అభివృద్ధితో గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు మెరుగుపడి ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని మంత్రులు అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని స్పష్టం చేశారు.



# కాంగ్రెస్ పార్టీ దళితులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి- టిఎంఆర్పిఎస్

**నల్గొండ ఆగస్టు 24(అన్వేషనేత్రం):-**

ఈరోజు టిఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్య క్షుడు ఇటిక రాజు మాదిగ పిలుపుమేరకు మాదిగలకు ఈ ప్రభుత్వం ఎలెక్షన్స్ కి ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చేలా కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి ప్రసాదించమని ఉమ్మడి నల్గొండ జిల్లా కేంద్రంలో గల డా. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ ప్రభుత్వం(కాంగ్రెస్ పార్టీ)మాదిగలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు 1. చెప్పు, డప్పుకు ప్రతి నెల 5000/- రూ పెన్షన్ ఇవ్వాలి, 2. దళితబంధు స్థానంలో అంబేద్కర్ అభయ హస్తం కింద 12 లక్షల రూపాయలు వెంటనే అమలు చేయాలి, 3. ఎస్సీ లకు 15 నుండి 20% రిజర్వేషన్ కి పెంచాలి. కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు యెడవల్లి మదుబాబు, నల్గొండ జిల్లా అధ్యక్షులు ఉటుకూరి కృష్ణ, ప్రదాన కార్యదర్శి చిందాల సంపత్, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కత్తి ఉపేందర్, నల్లగొండ నియోజకవర్గ ఇంఛార్జి, కళ్లేపురం అశోక్ నల్లగొండ మండల అధ్యక్షులు తొంట రాములు, తిప్పర్తి మండల అధ్యక్షుడు పల్లె నాగయ్య, బండారి ప్రసాద్, మేడి శ్రీను, బీమనబొయన సైదులు పాల్గొన్నారు.









రేపు అనగా తేదీ 25.08.2026 మంగళవారం రోజున జరిగే నల్లగొండ జిల్లా పోలీస్ అధికారుల సంఘం ఎన్నికల్లో ఫుల్ డిస్ట్రిక్ట్ ప్యానెల్ తరఫున మన సోదరుడు రాయనబోయిన రాంబాబు, కానిస్టేబుల్, డీసీఆర్బీ నల్లగొండ గారు "జిల్లా ప్రెసిడెంట్" గా పోటీ చేయుచున్నారు. కావున మన పోలీస్ మిత్రులు రాంబాబు ప్యానెల్ సభ్యులకు ఓట్లు వేసి గెలిపించాలని, మన బంధుమిత్రులు అతనికి అండగా మీకు తెలిసిన పోలీస్ మిత్రులను రాంబాబు ప్యానెల్ సభ్యులకు ఓటు వేసేలా ప్రోత్సహించాలని సవినయంగా మనవి చేస్తున్నాము

మీ భవదీయుడు
కట్టెబోయిన అనిల్ కుమార్

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత

## ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

## ప్రజావాణి పోర్టల్‌లో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ నమోదు

## మండల స్థాయి ప్రజావాణి సద్వినియోగం చేసుకోవాలి

## ప్రజావాణి లో వచ్చిన మొత్తం దరఖాస్తులు 68

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు: 24 ( అన్వేషణేత్రం ):**

ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా మరియు మండల స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. పాత ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు. ప్రతి అధికారి తమ లాగిన్ లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను వెంటనే









పరిష్కరించాలని లేనియెడల వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, . ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మండల స్థాయిలో ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమంపై కూడా కలెక్టర్ సమీక్షించారు. మండల స్థాయి ప్రజావాణికి అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. మండల స్థాయి సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 25 నుండి జరుగు వనమహోత్సవం సందర్భంగా సంబంధిత జిల్లా అధికారులందరూ సామూహిక వనమహోత్సవంలో పాల్గొని వారికి నిర్దేశించిన టార్గెట్ పూర్తి చేయాలని, జిల్లా, మండల ప్రభుత్వ కార్యాలయాలలో ఆగస్టు 31 కల్లా టీ ఫైబర్ ఇంటర్నెట్ కనెక్షన్ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 43 దరఖాస్తులు, ఇరిగేషన్ 4, మున్సిపాలిటీ 4, డి డబ్ల్యు ఓ 3, మిగిలిన 14 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 68 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, జిల్లా పరిషత్ సీఈఓ శిరీష, డిఆర్డిఎ పిడి సన్యాసయ్య, సిపిఓ కిషన్, డీఎస్ఓ మోహన్ బాబు, డిపిఓ యాదగిరి, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు హాజరైనారు.

# లక్ష గొంతుకల పొలికేక విజయవంతం చేయండి

## బుల్లెట్ ట్రైన్ సాధన అఖిలపక్ష పోరాట కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ ఆరుట్ల జానకి రెడ్డి పిలుపు.

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు :24 ( అన్వేషణేత్రం):**

సూర్యాపేట బుల్లెట్ ట్రైన్ సాధించాలన్న పట్టుదలతో సూర్యాపేట జిల్లా ప్రజలు కొనసాగిస్తున్న ఉద్యమాలకు ప్రజల ఆదరణ అమోఘమైందని ఉద్యమ కార్యక్రమంలో భాగంగా నేడు జరిగే లక్ష గొంతుకల పొలికేక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బుల్లెట్ ట్రైన్ సాధన అఖిలపక్ష పోరాట కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ ఆరుట్ల జానకి రెడ్డి కోరారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రెండు అలాట్మెంట్లు సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వ అలైన్మెంట్ మార్చి జాతీయ రహదారి 65 సమాంతర పట్టణాల మరియుసూర్యాపేట ప్రజలకు తీరని ద్రోహం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అనంతకాలంలోనే బుల్లెట్ ట్రైన్ ఉద్యమం ఊహించని స్థాయిలో జిల్లా వ్యాప్తంగా ఉధృతంగా కొనసాగుతుందని అని తెలిపారు. మంగళవారం సాయంత్రం ఏడు గంటలకు ప్రతి ఒక్కరు తమ ఇళ్ల వద్ద లేదా తమ వీధిలో గుమి కూడి ప్రతి ఒక్కరు బుల్లెట్ ట్రైన్ సూర్యాపేటకు రావాలి, బుల్లెట్ ట్రైన్ సాధన కోసం ఉద్యమిస్తాం, అంటూ మూడుసార్లు ఢిల్లీ వరకు మన పొలికేకను వినిపించేలా నినాదాలు చేయాలని కోరారు. జిల్లాలో అఖిలపక్ష ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజలు సంపూర్ణ సహకారం అందిస్తున్నందున ఈ కార్యక్రమాన్ని కూడా ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని వారు సందర్భంగా కోరారు. మరో స్వాతంత్ర తెలంగాణ ఉద్యమశీ లా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పుడు కాకపోతే మళ్లీ ఎప్పుడు వస్తుందో తెలియని రైల్వే కోసం ఎదురు చూసే కంటే వచ్చిన బుల్లెట్ ట్రైన్ పక్కదారి పట్టిస్తున్న నేతలకు బుద్ధి చెప్పాలంటే ఉద్యమమే మార్గమని ఆయన తెలిపారు. సూర్యాపేట పట్టణంతోపాటు పల్లెల్లోనూ ఈ ఉద్యమం కొనసాగించాలని వారు తెలిపారు. ఇప్పటికే అఖిలపక్షాల ఆధ్వర్యంలో ప్రతి వార్డుకు ప్రతి వీధికి కరపత్రాలతో పాటు ప్లే కార్డు ఫ్లెక్సీలు పంపి ప్రచారం కొనసాగించామని, ప్రతి ఒక్క ఇంటి వద్ద ఈ బుల్లెట్ ట్రైన్ నినాదం తప్పనిసరిగా వినిపించాలని వారు పిలుపునిచ్చారు.



# సూర్యాపేట ప్రజల చిరకాల వాంఛ రైల్వే లైన్ సాధించి తీరుతాం

## రైల్వే సాధన సమితి చేసే పోరాటానికి జర్నలిస్టుల పూర్తి మద్దతు

## బుల్లెట్ ట్రైన్ సాధన సమితి అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలో కూర్చున్న జర్నలిస్టులు

## సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యేలు, గుమ్మడి నరసయ్య సంకినేని వెంకటేశ్వర్ రావు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 24( అన్వేషణేత్రం):**

సూర్యాపేట ప్రజలకు చిరకాల వాంఛ అయిన రైల్వే లైన్ ను సాధించుకునేందుకు బుల్లెట్ సాధన సమితి అఖిలపక్షం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్నప్పటికీ ప్రభుత్వాలు స్పందించకపోవడం దారుణమని మాజీ ఎమ్మెల్యేలు గుమ్మడి నరసయ్య, సంకినేని వెంకటేశ్వర్ రావు లో అన్నారు. జాతీయ రహదారి 65కు సమాంతర బుల్లెట్ ట్రైన్ సాధన కోసం బుల్లెట్ సాధన సమితి అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 11వ రోజు రిలే నిరాహార దీక్షలు నాయకులు దీక్షలో కూర్చోవడంతో వారికి మద్దతు పలికారు. ఈ సందర్భంగా దీక్షలో కూర్చున్న జర్నలిస్ట్ జేఏసీ నాయకులు వజ్జె వీరయ్య, గుండ శ్రీనివాస్ గుప్తా లు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రానికి రైల్వే లైన్ వస్తే ఈ ప్రాంతమంతా సామాజికంగా, ఆర్థికంగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు. మొదటగా సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ అలైన్మెంట్ జరిగినప్పటికీ దాన్ని పక్కదారి పట్టించి రాజకీయాలు చేశారని ఆరోపించారు. రైల్వే లైన్ ఉన్న వైపే మరో రైల్వే లైను వేయడంలో అర్థం లేదన్నారు. ఇప్పటికైనా జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసి మొదట కేటాయించినట్లుగా సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ అలాట్మెంట్ జరగాలన్నారు. బుల్లెట్ ట్రైన్ సాధన కోసం రైల్వే సాధన సమితి అఖిలపక్షాల ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రతి పోరాటానికి తమ వంతు మద్దతు ఉంటుందన్నారు. ఈ దీక్షలో జర్నలిస్ట్ జేఏసీ నాయకులు చల్లా చంద్రశేఖర్, అయితగాని రాంబాబు, గుణగంటి సురేష్, నాయని శ్రీనివాస్ రావు, బుక్క రాంబాబు, మల్లికార్జున్, సుంకర బోయిన వెంకటయ్య, ఫణీంద్ర నారాయణ, ఊట్కూరి రవీందర్, కొడిదల రాజబాబు, కందుకూరి యాదగిరి, ధనియాకుల వెంకటేశ్వర్లు, రవి, శ్రీనివాస్ , మామిడి శంకర్ తదితరులు దీక్షలో కూర్చున్నారు. వీరికి మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, మండాది డేవిడ్ కుమార్, పోలబోయిన కిరణ్, రాపర్తి శ్రీనివాస్, నేరెళ్ల మధు,సట్టు నాగయ్య తదితరులు సంఘీభావం తెలిపారు.







బోయినపల్లి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ శ్రీ ఆర్. ఆనంద్ బాబు గారి తండ్రి ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలుసుకొని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించాను. వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, పుష్పాంజలి ఘటించాను.
ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, వారికి ధైర్యం చెప్పాను.
ఈ కార్యక్రమంలో బోయినపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లోల రాజేందర్ గారు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.
ఇట్లు,
కొండకింది పుష్పారెడ్డి
చైర్మన్, కుకట్‌పల్లి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ




అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం లో సీఎం రేవంత్ రెడ్డి గారు నిర్వహించిన ప్రెస్ మీట్ లో పాల్గొన్న నల్గొండ ఎంపీ లికుందూరు రఘువీర్ రెడ్డిలిఅన్నయ్య గారు,నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కుందూరు జయవీర్ ఎంపీ రఘువీర్ రెడ్డి నకేరేకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ వేముల వీరేశం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అటవీ శాఖ అడ్డంకులు.. సుగుణక్కను ఆశ్రయించిన ఆదివాసీలు

**ఆసిఫాబాద్:**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అటవీ శాఖ అధికారులు అడ్డంకులు సృష్టిస్తున్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి ఇప్పటికే తీసుకెళ్లామని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క అన్నారు. ఆదివాసీ ప్రజలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లను నిర్మించుకునేలా సమస్యను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. లింగాపూర్ మండలం జాముల్‌ధార గ్రామ పంచాయతీ పరిధిలోని కెన్నెపల్లి, రెంగగూడ, పూనగూడ, సోలార్‌గూడ, సిడాంగూడ గ్రామాలకు చెందిన ఆదివాసీ ప్రజలు సోమవారం డీసీసీ కార్యాలయంలో ఆత్రం సుగుణక్కను కలిసి తమ సమస్యను విన్నవించారు.సర్పంచ్ జుగ్నాక గంగాదేవి ఆధ్వర్యంలో గ్రామస్తులు సుగుణక్కను కలిసి, ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని అటవీ శాఖ అధికారులు అడ్డుకుంటున్నారని తెలిపారు. తమ గ్రామాలు అటవీ శాఖ పరిధిలోకి వస్తున్నాయంటూ ఇళ్ల నిర్మాణ పనులకు అనుమతించడం లేదని వివరించారు.ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకునేలా సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు. వారి సమస్యను ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని సుగుణక్క హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఖ దశ్వంత్ రావు, ఆడ యదోరావు, ఆత్రం మోతిరాం, ఆడ జంగు, సిడం రాజేశ్వర్, సలాం లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.





# ప్రత్యామ్నాయ స్థలం ఏర్పాటు చేయకుండా చేపల మార్కెట్ ను ఎత్తివేయవద్దు

## పానగల్లు బైపాస్‌లో చేపల మార్కెట్ ఏర్పాటు చేయాలి

## మత్స్యకారుల శ్రామిక సంఘం నాయకుడు మంగలి పెల్లి శంకరయ్య

నల్లగొండ టౌన్,ఆగష్టు 24 (అన్వేషణేత్రం ప్రతినిధి): నల్లగొండ పట్టణంలోని పానగల్లు బైపాస్ ప్రాంతంలో గత 20 ఏళ్లుగా చేపల విక్రయ వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న సుమారు 100 మత్స్యకార కుటుంబాలను ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదుకోవాలని మత్స్యకారుల శ్రామిక సంఘం నాయకుడు మంగలి పెల్లి శంకరయ్య కోరారు. పానగల్లు బైపాస్ మెయిన్‌రోడ్డుపై చేపలు విక్రయించడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోందనే కారణంతో మున్సిపల్ అధికారులు, పోలీసులు ఆంక్షలు విధిస్తూ తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చేపల విక్రయమే తమ కుటుంబాలకు ప్రధాన జీవనాధారమని, దానిపైనే ఆధారపడి కుటుంబాలను పోషించుకుంటున్నామని తెలిపారు. ఈ సమస్యపై మత్స్యకార కుటుంబాల సభ్యులు సామూహికంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కారహలులో జిల్లా కలెక్టర్‌ను కలిసి తమ సమస్యలను వివరించినట్లు శంకరయ్య తెలిపారు. చేపల విక్రయానికి ప్రత్యామ్నాయంగా అనువైన స్థలం లేకపోవడంతో తమ జీవనోపాధి ప్రశ్నార్థకంగా మారిందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. మత్స్యకార కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పానగల్లు ప్రాంతంలో అనువైన స్థలాన్ని కేటాయించి చేపల మార్కెట్ ఏర్పాటు చేసుకునేందుకు అనుమతులు ఇవ్వాలని కోరారు. మార్కెట్‌కు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తే మత్స్యకార కుటుంబాలకు శాశ్వత జీవనోపాధి లభించడంతో పాటు ప్రజలకు పరిశుభ్రమైన, సౌకర్యవంతమైన వాతావరణంలో చేపలు కొనుగోలు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. రోడ్డుపై చేపల విక్రయం వల్ల ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించేలా పానగల్లు ప్రాంతంలోనే చేపల మార్కెట్‌కు స్థలం కేటాయించి, మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని, జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. గుండు అంజయ్య, గుండు నాగరాజు, ఆర్.యాదగిరి, శ్రీనివాసులు,బి. వెంకన్న, ఏ. వెంకటయ్య, ఏ. సైదులు, కే.నాగయ్య, యాదగిరి పద్మ,సైదమ్మ, మారెమ్మ, మంగమ్మ, రేణుక, తదితరులు పాల్గొన్నారు



# బీజేపీ కుల వివక్ష రాజకీయాలను దేశం సహించదు



భారతీయ జనతా పార్టీ నాయకత్వంలో దేశంలో దళితులు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాలపై అవమానాలు, వివక్షాత్మక సంఘటనలు పెరుగుతున్నాయి. దేశ అత్యున్నత రాజ్యాంగ పదవుల్లో ఉన్న వ్యక్తుల నుంచి ప్రతిపక్ష నాయకుల వరకు దళితులపై జరుగుతున్న అవమానకర ఘటనలు తీవ్రంగా ఖండించదగ్గవి.

భారత రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసే మనువాద భావజాలాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. కుల అహంకారం, అంటరానితనం, వివక్షకు ఈ దేశంలో స్థానం లేదు.దళితులు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాల మనోభావాలను దెబ్బతీసిన ఘటనలపై భారతీయ జనతా పార్టీ దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని పరిరక్షించడం ప్రతి భారతీయుడి బాధ్యత.

-- హెచ్.ఆర్. మోహన్

అధికార ప్రతినిధి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ డిపార్ట్మెంట్

# నాగార్జున కళాశాల విద్యార్థులతో ప్రధాని ముఖాముఖి...

## జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా యువ కనెక్ట్ కార్యక్రమం:

### ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సముద్రాల ఉపేందర్

**నల్లగొండ, ఆగష్టు 24 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):**

జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నిర్వహించనున్న 'యువ కనెక్ట్' కార్యక్రమానికి నాగార్జున ప్రభుత్వ కళాశాల (ఏ) ఎంపికైంది. దేశవ్యాప్తంగా ఎంపికైన 1,389 విద్యాసంస్థల్లో 628 కళాశాలల విద్యార్థులతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యక్షంగా మాట్లాడే అవకాశం ఉండగా, నల్గొండ జిల్లా నుంచి ఎంపికైన రెండు కళాశాలల్లో నాగార్జున ప్రభుత్వ కళాశాల ఒకటిగా నిలిచింది. ఈ సందర్భంగా కళాశాలకు చెందిన 300 మంది విద్యార్థులు కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొననున్నారు. నాగార్జున ప్రభుత్వ కళాశాల (ఏ)లో సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సముద్రాల ఉపేందర్ అధ్యక్షతన 'యువ కనెక్ట్' కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన, క్రమశిక్షణతో కూడిన, క్రీడాస్ఫూర్తి కలిగిన దేశ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ



అభివృద్ధిలో యువత ఆకాంక్షలకు ప్రాధాన్యం కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 'మేరా యువ భారత్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దిగ్గజ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించనున్న నేపథ్యంలో ఈ నెల 27న 'యువ కనెక్ట్' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు. దేశ క్రీడా రంగానికి బలమైన పునాది వేయడంతోపాటు 2036 ఒలింపిక్ క్రీడలను భారత్‌లో నిర్వహించాలనే లక్ష్యానికి అనుగుణంగా యువతను క్రీడల వైపు ప్రోత్సహించడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రధాని ప్రత్యక్ష ప్రసారం, ప్రముఖుల ప్రసంగాలు, క్రీడాకారుల భాగస్వామ్యంతో కార్యక్రమం సాగనుంది. నాగార్జున కళాశాలకు చెందిన జాతీయ సేవా పథకం స్వచ్ఛంద సేవకులు, క్రీడలపై ఆసక్తి ఉన్న విద్యార్థులతో ప్రధాని నరేంద్ర మోదీ ముఖాముఖిగా మాట్లాడే అవకాశం ఉండటం కళాశాలకు గర్వకారణమని ప్రిన్సిపాల్ తెలిపారు.

కార్యక్రమంలో జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్ మారం వెంకట రమణారెడ్డి, మేరా యువ భారత్ జిల్లా అధికారి గౌతమ్ రెడ్డి, నాగార్జున కళాశాల 'యువ కనెక్ట్' ఇన్‌చార్జి డాక్టర్ బొజ్జ అనిల్ కుమార్, కార్యక్రమ అధికారులు నర్సింగ్ కోటయ్య, ఎం. వెంకటరెడ్డి, కే. శివరాణి, డాక్టర్ ఆదే మల్లేశం, ఎం. సావిత్రి, గురుకుల కళాశాల కార్యక్రమ అధికారి సుల్తానా, కొండా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యలపై క్షేత్రస్థాయి విచారణ చేసి సత్వర చర్యలు తీసుకోవాలి



**నల్గొండ, ఆగస్టు 24 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

బాధితుల ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి, వాస్తవాలను నిర్ధారించిన అనంతరం చట్ట ప్రకారం సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీసు ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో ఎస్పీ సుమారు 32 మంది బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. భూ వివాదాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక లావాదేవీలు, మోసాలు, ఆస్తి వివాదాలు తదితర అంశాలపై బాధితులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ, సంబంధిత పోలీసు అధికారులు, సిబ్బందితో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయకుండా, ప్రతి కేసు పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీసు శాఖపై నమ్మకంతో వస్తున్నందున, వారి ఫిర్యాదులను గౌరవంగా స్వీకరించి నిష్పక్షపాతంగా విచారణ జరపాలని ఎస్పీ సూచించారు. బాధితులకు న్యాయం జరిగేలా చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రజలకు పోలీసు శాఖ అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. పోలీసు ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం ద్వారా ప్రజలు నేరుగా జిల్లా ఎస్పీని కలిసి తమ సమస్యలను వివరించే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యంతో పరిశీలించి, చట్ట పరిధిలో సత్వర పరిష్కారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ పేర్కొన్నారు.

# ఫోటో జర్నలిస్టు భజరంగ్‌కు బీజేపీ నేతల సన్మానం

### బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి

**నల్లగొండ, ఆగష్టు 24 (అన్వేషనేత్రం ప్రతినిధి):**



ఫోటోగ్రఫీ రంగంలో ప్రతిభ చాటుతూ రాష్ట్ర, జాతీయ స్థాయిలో నల్గొండ జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేస్తున్న సాక్షి సీనియర్ ఫోటో జర్నలిస్టు కంది భజరంగ్ ప్రసాద్‌ను బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఇటీవల ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో రెండు అవార్డులను భజరంగ్ ప్రసాద్ సాధించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఇప్పటివరకు 84 అవార్డులు అందుకుని జిల్లాకు పేరు తీసుకురావడం గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, మహిళా నాయకురాళ్లు భజరంగ్ ప్రసాద్‌ను సత్కరించి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులోనూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి, నల్గొండ పట్టణ అధ్యక్షుడు మిర్యాల వెంకటేశం, కర్ణాటి యాదగిరి, ఉట్కూరు వెంకటరెడ్డి, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షుడు బుర్రి నగేష్ యాదవ్, శశిధర్, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వార్డుల అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

## ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు :24 ( అన్వేషణేత్రం ):**

వార్డుల అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 29వ వార్డులో స్థానిక కౌన్సిలర్ రాపర్తి భవాని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రూ.5 లక్షలతో



నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. పట్టణంలోని ప్రతి వార్డులో ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. రహదారులు, తాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల అభివృద్ధితో పాటు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# త్రాగునీటి పైపు లైన్ లకు శంకుస్థాపన

### ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు :24 ( అన్వేషనేత్రం ):**

సూర్యాపేట పట్టణంలోని 2వ వార్డు కౌన్సిలర్ సయ్యద్ తన్వీర్ హుస్సేన్ వార్డులోని కుడ కుడ ఎస్సి కాలనిలో త్రాగునీటి పైపు లైన్ పనులకు శంకుస్థాపన చేసిన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి , రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో ప్రజా సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరిస్తూ, అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, రాష్ట్ర,జిల్లా, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సాగునీరు.. రహదారులకు మహర్దశ


### రూ.41.75 కోట్లతో రహదారి పనులకు శంకుస్థాపన



**నల్లగొండ /కొల్లాపూర్, ఆగష్టు 24 ( అన్వేషనేత్రం ప్రతినిధి):**

కర్నేతండా ఎత్తిపోతల పథకాన్ని మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. అదే సమయంలో వనపర్తి జిల్లా హామ్ మొదటి దశలో భాగంగా కొల్లాపూర్ నియోజకవర్గంలో రూ.41.75 కోట్లతో చేపట్టనున్న రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పాన్గల్ రహదారులు, భవనాల శాఖ కార్యాలయం నుంచి దావాజిపల్లి, ఖానాపూర్ మీదుగా పుల్గార్చెర్ల వరకు ఉన్న రహదారిని రెండు లేన్లుగా విస్తరించనున్నారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. సాగునీటి వసతులను మెరుగుపరచడంతోపాటు, నాణ్యమైన రహదారి సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా కొల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు మేఘారెడ్డి, కూచుకుళ్ల రాజేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేష నేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్
తెలుగు దినపత్రిక

## ఆట



# తొలి టెస్ట్‌లో ఘోర పరాజయం దిశగా పాకిస్థాన్


### నిప్పులు చెరిగిన ఇంగ్లండ్ జట్టు బౌలర్లు

### పెవిలియన్‌కు క్యూ కట్టిన పాక్ బ్యాటర్లు

ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి టెస్ట్‌లో పాకిస్థాన్ ఘోర పరాజయం దిశగా సాగుతోంది. మూడు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా లీడ్స్ వేదికగా జరుగుతున్న తొలి టెస్ట్‌లో 238 పరుగుల భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన పాకిస్థాన్.. 76 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆ జట్టు ఇంకా 160 ప్లస్ రన్స్ వెనుకంజలో ఉంది. ఇంగ్లండ్ బౌలర్లు జోష్ టంగ్, జోఫ్రా ఆర్చర్, ఓలీ రాబిన్సన్ నిప్పులు చెరగడంతో పాక్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. ఓపెనర్లు అజాన్ అవైస్(9), ఇమామ్ ఉల్ హక్(0) తీవ్రంగా నిరాశపర్చగా.. షాన్ మసూద్(29) క్రీజులో నిలబడే ప్రయత్నం చేశాడు. కానీ అతన్ని జోష్ టంచ్ పెవిలియన్ చేర్చాడు. అబ్దుల్లా షఫీక్(15), సౌద్ షకీల్(14), కెప్టెన్ సల్మాన్ అఘా(4) కూడా వెనుదిరగడంతో పాక్ పీకల్లోతు కష్టాల్లో పడింది. క్రీజులో మహమ్మద్ రిజ్వాన్(8 బ్యాటింగ్)తో పాటు అలి ఉస్మాన్(2 బ్యాటింగ్) ఉన్నాడు. మరో సెషన్నర ఆట మిగిలి ఉండగా.. మూడో రోజు ఆటలోనే ఈ మ్యాచ్ ఫలితం తేలనుంది. అదే జరిగితే.. పాకిస్థాన్ ఇన్నింగ్స్ తేడాతో ఓటమి పాలవ్వనుంది. అంతుకుముందు 366/8 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను కొనసాగించిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 409 పరుగుల భారీ స్కోర్ చేసింది. జోర్డాన్ కాక్స్(73), కెప్టెన్ జోరూట్(66), హ్యారీ బ్రూక్(91), డాన్ లారెన్స్ సత్తా చాటారు. పాక్ బౌలర్లలో అలి ఉస్మాన్(5/95) ఐదు వికెట్లు తీయగా.. ఖుర్రమ్ షెహ్‌జాద్(3/133) మూడు వికెట్లు పడగొట్టాడు. మహమ్మద్ అబ్బాస్, మహమ్మద్ అలీ తలో వికెట్ తీసారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ తొలి ఇన్నింగ్స్‌లో 171 పరుగులకే కుప్పకూలింది. అబ్దుల్లా షఫీక్(61) హాఫ్ సెంచరీతో రాణించగా.. ఇమామ్ ఉల్ హక్(42) పర్వాలేదనిపించాడు. ఇంగ్లండ్ బౌలర్లలో ఓలీ రాబిన్సన్(5/51), జోష్ టంగ్(5/46) ఐదేసి వికెట్లతో పాకిస్థాన్ పతనాన్ని శాసించారు. గాయంతో బాబర్ ఆజామ్ ఈ మ్యాచ్‌కు దూరమవ్వడంతో పాక్ బ్యాటింగ్ లైనప్ బలహీనంగా మారింది. ఒక్క బ్యాటర్ కూడా క్రీజులో నిలబడలేకపోయాడు. మరోవైపు జో రూట్ అరుదైన ఘనత నమోదు చేశాడు.

# జహీర్ ఖాన్ సలహాతోనే నేను ఓపెనర్‌గా..

టీమిండియా మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ విధ్వంసం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. రెడ్ బాల్ క్రికెట్‌లో దూకుడుగా ఆడిన తొలి బ్యాటర్ సెహ్వాగ్ అనడంలో కూడా ఎలాంటి అతిశయోక్తి లేదు. 99, 199, 299 పరుగుల వద్ద కూడా సిక్సర్ బాదిన ఏకైక డాషింగ్ బ్యాటర్ సెహ్వాగ్. అయితే కెరీర్ ఆరంభంలో సెహ్వాగ్ లోయర్ మిడిలార్డర్‌లో ఆడేవాడు. ఆ తర్వాత ఓపెనర్‌గా ప్రమోషన్ అందుకొని ఆకాశమే హద్దుగా చెలరేగాడు. అప్పటి కెప్టెన్ సౌరవ్ గంగూలీ.. సెహ్వాగ్ కోసం తన ఓపెనింగ్ స్థానాన్ని త్యాగం చేశాడని అంతా అనుకుంటారు. కానీ తనను ఓపెనర్‌గా ప్రమోట్ చేసింది గంగూలీ కాదని తాజాగా సెహ్వాగ్ వెల్లడించాడు. పాకిస్థాన్ మాజీ ప్లేయర్ షోయబ్ అక్తర్‌తో ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ వీరేంద్ర సెహ్వాగ్ ఈ విషయాన్ని పంచుకున్నాడు. ఏడో స్థానంలో బ్యాటింగ్ చేసే తనను ఓపెనర్‌గా ఆడించాలని గంగూలీకి జహీర్ ఖాన్ చెప్పాడని సెహ్వాగ్ గుర్తు చేసుకున్నాడు. ఓపెనర్‌గా తాను విఫలమైతే జట్టు నుంచి తొలగించవద్దని గంగూలీని తాను వేడుకున్నానని, దానికి అతను హామీ ఇచ్చాడని సెహ్వాగ్ చెప్పుకొచ్చాడు. సచిన్ గాయంతో జట్టుకు దూరమవడంతో 2002లో ఇంగ్లండ్‌తో టెస్ట్ మ్యాచ్‌లో సెహ్వాగ్ ఓపెనర్‌గా అరంగేట్రం చేశాడు. తొలి బంతి నుంచే బౌండరీలు బాది టెస్ట్ క్రికెట్‌కు దూకుడు పరిచయం చేసిన సెహ్వాగ్.. 104 టెస్ట్‌ల్లో 23 సెంచరీలు, 32 హాఫ్ సెంచరీలతో 8586 పరుగులు చేశాడు. ఇందులో రెండు ట్రిపుల్ సెంచరీలు ఉన్నాయి. 251 వన్డేలు ఆడిన సెహ్వాగ్ 15 సెంచరీలతో 8273 పరుగులు సాధించాడు. ఇండోర్‌లో జరిగిన మ్యాచ్‌లో అతను 219 పరుగులతో డబుల్ సెంచరీ కూడా సాధించాడు. 2007 టీ20 ప్రపంచకప్ , 2011 వన్డే ప్రపంచకప్‌లను భారత్ గెలుచుకోవడంలో కీలక పాత్ర పోషించాడు. సెహ్వాగ్‌ను ఓపెనర్‌గా ఆడించాలని జహీర్ ఖాన్ ఇచ్చిన సలహా.. భారత జట్టు రాతనే మార్చేసింది.





# క్వార్టర్ ఫైనల్స్‌లో ట్రీసా జాలీ

భారత్?కు తొలి పతకం ఖాయమైంది. భారత స్టార్ ద్వయం ట్రీసా జాలీ- గాయత్రి గోపిచంద్ క్వార్టర్ ఫైనల్?లో విజయం సాధించింది. ఈ జోడి శుక్రవారం జరిగిన మహిళల డబుల్స్ క్వార్టర్ ఫైనల్‌లో ఫైనల్‌లో చైనాకు చెందిన జియా యి ఫాన్, జాంగ్ షు జియాన్‌పై 16–21, 21–15, 21–13 తేడాతో విజయం సాధించింది. దీంతో ట్రీసా- గాయత్రి జోడీకి పతకం (కనీసం కాంస్యం) ఖాయమైంది. ఈ మ్యాచ్? తొలిసెట్లో భారత ద్వయంపై చైనా జోడీ జియా యి ఫాన్, జాంగ్ షు జియాన్?దే ఆధిపత్యంగా సాగింది. ట్రీసా- గాయత్రి పోరాడినప్పటికీ ప్రత్యర్థి జోడీ దూకుడుగా ఆడి తొలి సెట్?ను 21–16తో సొంతం చేసుకుంది. అయితే రెండో సెట్?లో భారత జోడీ సూపర్ కమ్?బ్యాక్ ఇచ్చింది. ప్రత్యర్థికి అవకాశం ఇవ్వకుండా ధనాధన్ షాట్లతో ఎటాక్?కు దిగింది. మ్యాచ్?లో నిలవాలంటే తప్పక నెగ్గాల్సిన సెట్?ను ట్రీసా- గాయత్రి ద్వయం 21–15తో సొంతం చేసుకుంది. దీంతో మ్యాచ్ ఫలితం కోసం మూడో సెట్? ఆడాల్సి వచ్చింది. అయితే ఇండియన్ షట్లర్లు అదే జోరును ప్రదర్శించారు. ప్రత్యర్థిని ఒత్తిడిలోకి నెట్టి మూడ సెట్?ను 21–13 భారీ తేడాతో గెలుచుకున్నారు. మొత్తం గంటా తొమ్మిది నిమిషాల పాటు సాగిన ఆటలో 16–21, 21–15, 21–13 తేడాతో విజయం సాధించిన ట్రీసా- గాయత్రి సెమీస్?కు దూసుకెళ్లింది. దీంతో మన షట్లర్లకు కనీసం కాంస్య పతకం ఖాయమైంది. కాగా, బీడబ్ల్యూఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్ మహిళల డబుల్స్‌లో భారత్ చివరిసారిగా 2011లో పతకం సాధించింది. లండన్ వేదికగా జరిగిన ఆ పోటీలో భారత షట్లర్ జోడీ జ్వాలా గుత్తా – అశ్విని పొన్నప్ప కాంస్య పతకం గెలుచుకుంది. మళ్లీ 15ఏళ్లకు ఈ విభాగంలో భారత్ పతకం అందుకోనుంది. 2022, 2023 సంవత్సరాలలో ట్రీసా – గాయత్రి జోడీ వరుసగా ఆల్ ఇంగ్లాండ్ ఓపెన్ సెమీఫైనల్స్‌కు చేరుకుంది. 2022లో కామన్వెల్త్ గేమ్స్‌లో కాంస్య పతకాన్ని కూడా గెలుచుకుంది. గతేడాది ప్రారంభంలో టాప్ 10లోకి ప్రవేశించింది. అయితే, ఈ సంవత్సరం ప్రారంభంలో ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్స్, ఉబెర్ కప్‌కు ముందు శిక్షణ తీసుకుంటుండగా ట్రీసా చీలమండకు గాయమైంది. ప్రాక్టీస్ చేస్తుండగా ఆమె అనుకోకుండా ఆమె చీలమండ బెణికింది. దీంతో ట్రీసా రిహబిలిటేషన్?కు వెళ్లింది.

RNI.No. TELTEL/2010/32434
అన్వేష నేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్
తెలుగు దినపత్రిక

## సినిమా
CINEMA



# ఇరుముడి ఎమోషనల్ డ్రామా

రవితేజ హీరోగా 'ఇరుముడి' అనే టైటిల్ ప్రకటించినప్పటి నుంచే ఈ సినిమాపై అంచనాలు నెలకొన్నాయి. ఆ అంచనాలకు తగ్గట్టుగానే ఇందులోని పాటలు, ట్రైలర్‌లో చూపించిన ఫ్యామిలీ ఎమోషన్, థ్రిల్లర్ ఎలిమెంట్స్ సినిమాపై అంచనాలను పెంచాయి. కచ్చితంగా రవితేజకి ఇది కమ్‌బ్యాక్ సినిమా అవుతుందని అందరూ భావించారు. పీలేరు ప్రాంతంలో త్రినాథ్(రవితేజ) ఆటో నడుపుతూ, అరటిపళ్ల వ్యాపారం చేస్తూ కూతురు మణెమ్మ(నక్షత్ర), భార్య కావేరి(ప్రియా భవానీ శంకర్)తో ఆనందంగా జీవిస్తుంటాడు. ఆ ప్రాంతంలో అందరి ఆడపిల్లలని తన కూతురులానే చూస్తుంటాడు. తనకు మద్యం అలవాటు ఉంటుంది. కాకపోతే అయ్యప్ప స్వామి మాలలో ఉన్నప్పుడు మాత్రం మందు జోలికి వెళ్లడు. అదే ప్రాంతంలో పదో తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని అనూహ్యంగా చనిపోతుంది. ఆ మరణం వెనుక ఉన్నది ఎవరు? ఈ చావు త్రినాథ్ కుటుంబాన్ని ఎలా ప్రభావితం చేసిందనేది మిగతా కథ. తెలుగులో చాలా క్రైమ్ థ్రిల్లర్స్ వచ్చాయి. కాకపోతే కుటుంబ, అయ్యప్ప మాల నేపథ్యంలో ఒక ఎమోషనల్ థ్రిల్లర్‌గా 'ఇరుముడి' ప్రత్యేకంగా కనిపిస్తుంది. సినిమా కథ ప్రారంభం ఓ స్కూల్లో టీచర్ సస్పెండ్ అవడంతో మొదలవుతుంది. ఆ తర్వాత కుటుంబం, మణెమ్మతో ఉన్న ఎమోషనల్ బాండింగ్‌ను ఎస్టాబ్లిష్ చేయడానికి కొంత సమయం పడుతుంది. ఎప్పుడైతే పదో తరగతి చదువుతున్న ఓ అమ్మాయి అనూహ్యంగా చనిపోతుందో, అక్కడి నుంచి కథలో ఉత్కంఠ పెరుగుతుంది. అది విరామానికి వచ్చేసరికి ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి, ఎమోషన్ కలిగిస్తుంది. ఈ కథను దర్శకుడు హ్యాండిల్ చేసిన తీరు ఆకట్టుకుంటుంది. కథలో మంచి ట్విస్టులు రాసుకున్నారు. ఒక హార్ట్ టచింగ్ ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామాగా కథను దర్శకుడు శివ నిర్వాణ నడిపించారు. అదే సమయంలో ఒక బలమైన సందేశం కూడా ఇచ్చారు. ఆ సందేశం కచ్చితంగా గుర్తుపెట్టుకుని పాటించదగ్గదిగా ఉంటుంది. రవితేజ తన మాస్ ఇమేజ్‌ను పక్కన పెట్టి పూర్తిగా ఎమోషనల్ క్యారెక్టర్‌లో నటించారు. త్రినాథ్ పాత్రలో ఆయన పెర్ఫార్మెన్స్ చాలా కొత్తగా ఉంటుంది. ఒకవైపు ఎమోషనల్ తండ్రిగా, మరోవైపు మద్యానికి బానిసైన వ్యక్తిగా, అయ్యప్ప మాల వేసుకున్న భక్తుడిగా, చివర్లో ఒక తండ్రిగా.. తన పాత్రలో చాలా వేరియేషన్స్ ఉన్నాయి. ఆ వేరియేషన్స్ అన్నింటినీ రవితేజ చాలా పరిణతితో కనబరిచారు. అలాగే మణెమ్మ పాత్రలో చేసిన బేబీ నక్షత్ర పాత్ర కూడా చాలా ఎమోషనల్‌గా ఉంటుంది. రవితేజ భార్య పాత్రలో కనిపించిన ప్రియా భవానీ శంకర్ పోషించిన కావేరి పాత్ర కూడా చాలా హుందాగా ఉంటుంది. ఆ పాత్ర ఈ సినిమాకు కావాల్సిన ఎమోషన్‌ను యాడ్ చేసింది. గురుస్వామి పాత్రలో చేసిన సాయికుమార్ పాత్ర ఆయనకు చాలా కొత్తగా, అదే సమయంలో ప్రభావవంతంగా ఉంటుంది. సెకండ్ హాఫ్‌లో ఆ పాత్రకు దర్శకుడు రాసుకున్న ఒక మలుపు కూడా కథకు బలాన్ని చేకూర్చింది. అలాగే అజయ్ ఘోష్ పాత్ర కూడా కావాల్సిన క్యూరియాసిటీని పెంచింది. మిగతా నటీనటులు పరిధి మేరకు కనిపించారు. సీలేరు ప్రాంతంలో తీసిన చిత్రమిది. అన్ని ఒరిజినల్ లొకేషన్స్ కావడంతో కథ నిజంగా అక్కడే జరుగుతున్నట్టుగా అనుభూతిని కలిగించింది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణ విలువలు కథకు తగ్గట్టుగా ఉన్నాయి.

# ఆదిత్యరాయ్ మూవీలో భాగ్యశ్రీ భోర్సే

టాలీవుడ్‌లో తన అందం, నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సేకు సంబంధించిన ఓ బాలీవుడ్ వార్త తాజాగా ఆసక్తికరంగా మారింది. బాలీవుడ్ స్టార్ హీరో ఆదిత్య రాయ్ కపూర్, దర్శకుడు మిలాప్ జవేరీ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న భారీ యాక్షన్ లవ్‌స్టోరీలో భాగ్యశ్రీ హీరోయిన్‌గా ఎంపికైందంటూ గత కొద్దిరోజులుగా జోరుగా ప్రచారం జరిగింది. అయితే ఈ వార్తలపై తాజాగా బాలీవుడ్ నిర్మాణ సంస్థ టీ–సిరీస్ స్పందించింది. ఈ ప్రచారాన్ని టీ–సిరీస్ ప్రతినిధులు అధికారికంగా ఖండించారు. ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తోందన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. సినిమాలో హీరోయిన్‌గా ఎవరు నటించబోతున్నారనే విషయాన్ని త్వరలోనే అధికారికంగా వెల్లడిస్తామని తెలిపారు. ఆదిత్య రాయ్ కపూర్, మిలాప్ జవేరీ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న ఈ ప్రాజెక్ట్‌పై ప్రస్తుతం భారీ అంచనాలు ఉన్నాయి. ప్రేమ, యాక్షన్, ఎమోషన్స్ మేళవింపుతో ఈ చిత్రాన్ని రూపొందించనున్నట్లు దర్శకుడు మిలాప్ జవేరీ గతంలో వెల్లడించారు. ప్రేమకథలను తెరకెక్కించడంలో తనదైన శైలిని చూపించిన మిలాప్ జవేరీ.. 'మర్జావాన్', 'ఏక్ దివానే కీ దివానియత్' వంటి సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్నారు. ఈసారి ఆదిత్య రాయ్ కపూర్‌తో మరింత ఇంటెన్స్ లవ్‌స్టోరీని తెరకెక్కించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. భాగ్యశ్రీ బోర్సేకు బాలీవుడ్ కొత్తేమీ కాదు. 'యారియాన్ 2', 'చందు ఛాంపియన్' వంటి చిత్రాల్లో చిన్న పాత్రల్లో కనిపించిన ఆమె.. హీరోయిన్‌గా మాత్రం ఇప్పటివరకు పెద్ద ప్రాజెక్ట్‌లో అవకాశం దక్కించుకోలేదు. ఇస్తుందంటూ వచ్చిన వార్తలు కూడా ఇప్పుడు అవాస్తవంగా తేలాయి.




# వందకోట్ల క్లబ్బులోకి డిసి మూవీ

టాలెంటెడ్ డైరెక్టర్ అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వంలో, ప్రముఖ దర్శకుడు లోకేష్ కనగరాజ్ ప్రధాన పాత్రలో నటించిన 'డీసీ' సినిమా బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టిస్తోంది. సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ నిర్మించిన ఈ రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం, విడుదలైన మొదటి రోజు నుంచే ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనను సొంతం చేసుకుంటూ దూసుకెళ్తోంది. విడుదలైన కొద్ది రోజుల్లోనే భారీ వసూళ్లతో ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాస్తున్న ఈ చిత్రం తాజాగా రూ. 100 కోట్ల క్లబ్‌లో చేరింది. దీంతో దర్శకుడిగా సత్తచాటిన లోకీ నటుడిగా కూడా తన సత్తా ఏంటో నిరూపించుకున్నాడు.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434